Reg. No. 4479. ఆదివారము విడివత్రిక అణా

ఆంధ్రపత్రిక

Founder: K. NAGESWARA RAO. Editor: S. SAMBHU PRASAD

Vol. 1. Andhra Patrika, Madras, Sunday, 7-3-43 No. 39

స్టేటుకౌన్సిలు సభ:

సైనికవ్యయ విభజనము

బ్రిటను ఎక్కువ ఖర్చు భరించవలెను

ప్రభుత్వ విధానంపైన విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 6:—

స్టేట్‌కౌన్సిలువారు నేడు బడ్జెటు సూచనలను చర్చించిరి.

సర్ కె. ఆర్. మేనన్ గారు చర్చ ప్రారంభించుచు ఖరీదు హెచ్చుటవలన కలిగిన కష్టములను తప్పింపవలెననియు, ఖరీదు కంట్రోలుచేసి కిట్టిన ప్రదేశములలో నెల్లలేవనిను ప్రవేశపెట్టవలెననియు, ఆహారపదార్థముల ఉత్పత్తి హెచ్చింపవలెననియు చెప్పెను. క్రొత్తపన్నులకు మేనమగా రంగీకారము తెలిపిరి.

యుద్ధఖర్చు సంపకవు

యుద్ధఖర్చు సంపకసందర్భమున బ్రిటను ఇండియాలకు జరిగిన ఒడంబడిక మారవను ప్రకటన నిజమైన సంతృప్తి కలుగజేయలేదు. ఎందువల్ల ననగా సమష్టియుద్ధ చర్యలమూలకముగా భారతదేశము చాలఖర్చును భరింపవలసివచ్చుచున్నది. అని సర్ శాంతిదాసు ఆస్కురనగారనిరి. వనస్పతిపై పన్ను సరికిరాదనియు, వివరములు తెలిసినగాని తాను పునర్నిర్మాణ నిధి నేర్పరుచుట కంగీకరింపజాలననియు ఆయన చెప్పెను.

పి. ఎన్. సప్రూ

పి. ఎన్. సప్రూగారు ఆర్థిక ఒడంబడిక విషయమై ప్రస్తావించుచు, విదేశములలో పోరాడుసైనికుల ఖర్చును బ్రిటిషుప్రభుత్వమువారు భరింపవలెనని చెప్పెను. సామ్రాజ్యము విచ్ఛిన్నము కాగూడదని తలచువారుగాపున అందు కనుఖర్చునుగూడా వారే భరింపవలెను, 'ఇండియాప్రభుత్వము' అను గ్రంథములో సర్ రామ్సే మాక్డొనాల్డు, కాపిటేషను ట్రిబ్యూనలు సభ్యులగు సర్ సా సులేమాను, సర్ మదీలాలు ఈ అభిప్రాయమును సమర్థించిరి.

భారతదేశములో నిర్మింపబడిన విమానాశ్రయములు హెచ్చుగా బ్రిటిష్ అమెరికను సేనలచే నుపయోగింపబడును గనుక ఆర్థిక ఒడంబడికలో నిర్ణయింపబడిన ఖర్చు కంటె యెక్కువ ఖర్చును బ్రిటను భరింపవలెను. పునర్నిర్మాణబాధ్యతను మనము వహింపవలెను గాని అందు కను పెట్టుబడిలో మనము సగ మివ్వవలె ననుట సమంజసము కాదు. బ్రిటనులో మన సొమ్ము విని యోగమగుట ముందేర్పడగల స్వతంత్ర భారత ప్రభుత్వమునకు వదలవలెను. క్రొత్త పన్నులు పేదలకు భారముగా నుండును ధనికులపై ఎక్కువపన్నులు యెందుకు విధింపరాదో తెలియదు అని సప్రూగారనిరి.

భారతదేశము చాల పేదదేశమనియు, క్రొత్తపన్నులు ప్రజలకు భారముగా నుండుననియు దలాల్‌గారు చెప్పిరి. బ్రిటను-ఇండియా ఆర్థికఒడంబడికను దలాల్‌గారు విమర్శించి, ప్రభుత్వమువారు భారతశాసనసభవారి నాలోచించి ఒడంబడికచేసికొనవలసినదని చెప్పెను. బ్రిటనులో మనసొమ్మును బంగారుగా మార్చవలెననియు, పునర్నిర్మాణనిధి బ్రిటిష్ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడునను అనుమానములు కలవనియు ఆయన చెప్పెను.

సర్ ఏ. పాత్రో

ప్రభుత్వసూచనలను సర్ పాత్రోగారు సమర్థించుచు, రయిళులపై ఖర్చు దాయకములనుపనులు చేయవలెనని చెప్పెను.

పన్నులు భారముగా నుండునని బాసుగారును నాషిపూరు కుమార రాజాగారును చెప్పిరి.

ఢిల్లీలో వసతులకై ద్రవ్యము దుబారా చేయుచున్నందుకు పండాల్ సోభాసింగుగారు అసమ్మతి తెలిపి, ఇండియా ఆస్ట్రేలియా ఫెడరల్ భారమును అమలు చేయవలెనని కోరెను.

(2 వ పేజీ చూడుడు)

రిజవ్ రంగమున సోవియటు పురోగమనం

ఘాట్‌స్క్ పట్టణం ఆక్రమింపబడెను

స్మాలెన్‌స్క్ - వియాస్మాలపై రెండువైపుల దాడి

మియస్ నదీప్రాంతమున సోవియటు సన్నాహాలు

మాస్కో, మార్చి 6: —

రష్యనుసేనలు, రెండుసారులు భయంకరముగ దాడులుసాగించి, ఘాట్‌స్క్ పట్టణమును స్వాధీనపరచుకొనెనని, సోవియటు అధికారులు ప్రత్యేక ప్రకటనయందు వెల్లడించిరి.

ఘాట్స్క్ పట్టణం రిజావుకు కొంచెం ఆగ్నేయంగాను వియాస్మాకు ఈశాన్యంగాను మాస్కోకు పడమరగాను వున్నవి.

స్మాలెన్‌స్క్ - వియాస్మాలవైకి దాడి

రిజావునకు దక్షిణంగాను, నైరుతిదిశగాను రష్యనుసేనలు ఇంకను ముందునకు పొచ్చుకొని పోవుచున్నవనియు, నిన్న నీ సేనలు 'ఓ సుజె' నదినిదాటి, ఆపేరుగల రైల్వేస్టేషనును స్వాధీనపరచుకొనెననియు ఈ ప్రాంతమున మొత్తం 30 గ్రామములు ఆక్రమించుకొన బడెననియు, సోవియట్టు అధికారులు ప్రకటించిరి. రష్యనుసేనలు నిన్నటి కీరంగమున, వియాస్మాకు 53 మైళ్ల దూరమున నున్నవి. వాయవ్యదిశనుండివచ్చుచున్న మరియొక రష్యనుసేన స్మాలెన్‌స్క్‌నకు70మైళ్ల దూరమునున్నవి. వెనుకకు ఉపసంహరించుకొనుచున్న జర్మనుసేన లిచటత్రోవపొడుగునను ముందుగనులను మాటుపెట్టిపోవుచున్నవి. దానికితోడు, రష్యనులచట చాల నదులను దాటవలసియున్నది. అందుచే రష్యనుసేనల పురోగమనము కొంచెము మందముగ నుండకతప్పదు. జర్మను సైనిక కేంద్రములను వియాస్మా-స్మాలెన్‌స్క్ పట్టణములపై, రెండువైపుల నుండియు సాగించుచున్న ఈదాడి, శత్రులకు త్వరలోనే ప్రమాదకరమగును.

ఓరుజినదివద్ద పోరాటమున 800 జర్మను సేన హతమయ్యెను. 5 శత్రుటాంకులు పట్టుకొనబడెను.

కాకోర్వునకు పడమరగా రష్యనులు ఒక గ్రామము నాక్రమించుకొనిరి.

మియస్ ప్రాంతాన రష్యనుసన్నాహాలు

దక్షిణమున రష్యనుసేనలు, రాస్టోవ్‌నకు పడమరగా చొచ్చుకొనిపోవుచు, శత్రులకు చాల ముఖ్యమగు కేంద్రముగ నుపకరించుచున్న ఒక ప్రాంతమును ఆక్రమించుకొనిరి. జర్మనులు తిరిగి ఆప్రాంతమును స్వాధీనపరచుకొనుట కెన్నియోసారులు తీవ్రమగు దాడులు సాగించిరిగాని, ఆ దాడులన్నియు గూడ తిరుగగొట్టబడెను.

రాస్టావ్‌నకు పశ్చిమముగ నున్న మియస్ నదీ ప్రాంతమునగల జర్మనుస్థానములపై పెద్దదాడుల సాగించుటకుగాను, సోవియటు సేనలు బ్రహ్మాండమగు సన్నాహములపూర్తి చేసుకొనుచున్నారని జర్మనురేడియో ప్రకటించెను.

పొగమంచు తుపానులు

రష్యాలో దక్షిణరంగములయందు మంచు కరగుట ముగిసెను. దానితరువాత నిపుడు ప్రతిరోజును దట్టమగు పొగమంచు పడుచున్నది. ఉత్తర రంగములయందు కొలది దినములుగా మంచు తుపానులు, ఆకస్మికమగు వర్షములు పడుచున్నవి. అని సోవియటు అధికారులు ప్రకటించిరి.

ఆందోళన చేయవలెను

—(:)—

మహాసభ జరుపవలెను

బొంబయి ఆంధ్ర ప్రముఖుని ప్రకటన

బొంబాయి, మార్చి 8:—

బొంబయి ఆంధ్రప్రముఖులు శ్రీ నల్లాన్ చక్రవర్తి నరసింహాచార్యులుగా రిట్లు వ్రాయుచున్నారు:—

శ్రీ గాంధిజీ ఉపవాస గండ మెట్లో నైవకృపవల్ల గడిచినది. ఆంధ్రమహాసభా వ్యవహారము నాంధ్రులు ముఖ్యముగా నాలోచింపవలసిన సమయమున ఉపవాస సమస్య ఆందోళనపరచినది. ఇప్పుడు ఆంధ్రులెల్లరును తమ మహాసభను ప్రతిష్ఠపుచించి నందులకు ఆందోళన జరిపి, ప్రభుత్వమువారికి తమ భావమును వెల్లడిచేయుటవసరమని మనవిచేయుచున్నాను.

అఖిలభారత రాజకీయసమస్యలతోను, కాంగ్రెసుతోను ఆంధ్రమహాసభకు నిమిత్తము లేదని నచ్చజెప్పుట ముఖ్యము. ఆంధ్రుల గృహసమస్యల వారు చక్కబెట్టుకొననిదే దేనియందును వారి మాట చెల్లనేరదు. ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్రసమస్య అనవసర సమస్యగా కొందరు కొందరు మహనీయులెంచుచున్నారు. పాకిస్థాను ఆందోళన జాతీయాందోళనతో ముడిబెట్టిన మహనీయులకు, ఆంధ్రులసమస్య అనవసర మెట్లాయోనో చెప్ప సాధ్యముగాదు. అన్నిమూలల నుంచియు, ఆంధ్రులు మహాసభను జరుపుటకై కోరుచు తీర్మానములు చేయుటవసరము.

అఖిలాంధ్రుల యభిప్రాయము ప్రభుత్వమునకు తెలియజెప్పి, ఆంధ్రమహాసభ శీఘ్రముగా జరుపునట్లు ఆంధ్రులు గాఢపరిశ్రమ చేయవలయు నని విన్నవించుచున్నాను.

శ్రీ రా. బ. వి. వెంకటరమణరావుగారు

మైసూరు ప్రధాన న్యాయమూర్తి

మదరాసు, మార్చి 6:—

రావుబహదూరు పాకల వెంకటరమణరావునాయుడు గారు, మదరాసు హైకోర్టు న్యాయమూర్తిపదవినుండి విరమించిన వారు మైసూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగ మహారాజాగారిచే నియమింపబడిరి. ఇవు డా పదవియందున్న సర్ డాక్సిరలీ గారు ఆగస్టుమాసంలో విరమింతురు.

సాలమనులలో యుద్ధచర్యలు

—(*)—

2 శత్రు డిస్ట్రాయర్లు ముంపు

వాషింగ్టన్, మార్చి 6:—

అమెరికా నౌకాశాఖప్రకటన యొకటి యిట్లు తెలుపుచున్నది:—

నైరుతి పెసిఫికు:—అమెరికను విమానాల న్యూ బ్రిటిన్ దీవిలో గల ముండా యందలి జపానీయ స్థావరములను బాగెయిన విల్లీదీవి ఆస్నేయకోస్తాలో గల బ్యూయిన్ పట్టణమును బాంబుచేసెను.

మార్చి 5 వ తేదీ రాత్రి అమెరికను నౌకలు సెంట్రలు సాలమన్ దీవులలో గల ముండా, విలా అను స్థలములను ఫిరంగులతో కుట్టడించెను. కొన్ని జపానీయ చిన్న నావలు మన నావలను తరిమివేయుటానికి ప్రయత్నించెను. ఈ సంఘర్షణలో రెండు జపానీయ డిస్ట్రాయర్లు ముంచబడెను. అమెరికను నావలు నష్టంకాలేదు. అమెరికను నౌకాదళమొకటి నైఋతి పెసిఫికు రంగానికి వస్తుండగా ఫిబ్రవరి 17 వ తేదీని 7 జపానీయ టార్పిడో విమానాలు వాటిని అటకాయించి దెబ్బతీసెను. 5 జపానీయ విమానాలు కూల్చబడెను. మన నావల కెట్టినష్టములేదు.

జపానునావల నష్టం

మెల్బోర్నె, మార్చి 6:—

బిస్మార్కు సముద్రంలో నాశమైన జపానీయ కాన్వాయిలోని నావలతో సహా నైఋతి పసిఫికులో 1942 మే 4 వ తేదీ నుండి మొత్తంమీద 118 నావలు నాశమయ్యెను. బహుశా నాశమైయుండునని ఎంచబడు శత్రునావల సంఖ్య 68. దెబ్బతిన్న నావల సంఖ్య 69.

811 శత్రువిమానాలు నాశన మయ్యెను. 46 విమానాలు బహుశా నాశమైయుండును. 118 విమానాలు చెడెను.

గాంధిజీ ఆరోగ్యం

—(:)—

అభివృద్ధి చెందుతున్నది

ఇకముందు ప్రకటనలు వుండవు

బొంబయి, మార్చి 6:—

డాక్టరులు గిల్డరు, భండారీ, సా సుశీలా నాయరుగార్లు నిన్నను గాంధిగారిని పరీక్ష చేసి ఇట్లు ప్రకటించిరి.

"నిన్నను గాంధిగారు మేకపాలలో కొద్దిగా నీళ్లనుకలిపి త్రాగిరి. పళ్లరసమును కూడా త్రాగిరి. పళ్లకొనలను తినిరి. గాంధిగారి ఆరోగ్యాభివృద్ధి సంతృప్తికరముగా నున్నది. ఇటుపైని ప్రతిదినమును ప్రకటనలను చేయుట అనవసరమని మేము తలచుచున్నాము."

డాక్టరుల సలహానుసరించి రేపటినుండి ప్రకటనలు వెలువడవు కాని అటుపిమ్మట అవసరమని తోచినచో మరల మేము ప్రకటనలను చేసెదము." అని బొంబాయిప్రభుత్వం ప్రకటించినది.

రాజప్రతినిధి కార్యసంఘము

భారతీయులనే నియమించలెను

ఎకనమిస్టు పత్రిక సూచనలు

(ప్రత్యేకవిలేఖరి)

లండను, మార్చి 6:—

నేడు వెలువడిన ఎకనమిస్టుపత్రిక ప్రధాన వ్యాసములో యిండియానుగురించి యిటుల వ్రాయబడెను. "గాంధిగారిపట్లను కాంగ్రెస్ నాయకులపట్లను కాంగ్రెసుపట్లను దొరతనమువా రవలంబించినపద్ధతి సరియైనదే కాని బ్రిటనుదొరతనమువారును యిండియా దొరతనమువారును యింతటితో తమబాధ్యత తీరినదని భావించి చేతులను కడుగుకొని కూర్చుండగూడదు. ప్రస్తు తావసరమునుబట్టియును న్యాయమునుబట్టియును కూడా పీరిటుల చెయ్యగూడదు. దొరతనమువారు భారతీయులపట్ల సద్భావమును వెల్లడించుటకును దొరతనమువారికిని భారతనాయకులకు అధికమైన అంగీకారమును సహకారమును కలుగుటకును దొరతనమువారు వెంటనే కనీసము రెండుయేర్పాటులనైనను చేయవలెను.

(1) ఇప్పుడు రాజప్రతినిధి కార్యసంఘములో భారతీయుల సంఖ్యయే హెచ్చుగా నున్నదిగాని ప్రధానశాఖ లేవియును వారి పరిశీలనకింద లేవు. ఇవి నాలుగును ఇప్పుడు బ్రిటను దేశీయుల పరిశీలనకిందనే యున్నవి. వీటిని నాలిగిటినికూడా వెంటనే భారతీయులకు వశపరచవలెను. రాజప్రతినిధి కార్యసంఘసభిలో అన్నిస్థానములకునుకూడా భారతీయులనే నియమించవలెను.

(2) ఇటుల చేసినపిమ్మట భావి భారత రాజ్యాంగవిధానమును పరీక్షించవలెననియా సంఘమువారిని కోరవలెను. ఈ విషయములో వీరితో కలసి పనిచేయుటకు అంగీకరించిన యితరపార్టీల నాయకులను కూడా యీసంఘములో చేర్చుకొనుటకీ సంఘమువారి కధికారము నియ్యవలెను. కాంగ్రెసునాయకులను ముస్లిములీగు నాయకులను యీ విషయములో కార్యసంఘమువారికి సహాయముచేయుట కంగీకరించునని యిటీవల జరిగిన సంగతులవలన వూహించవలసివచ్చుచున్నది. ముఖ్యములైన యీ రెండు పార్టీలనాయకులును దీనిలో చేరనియెడల యీ సంఘమువారి ఆలోచనలు ప్రయోజనకరములు కాజాలవు. కాని దీనివలన క్షీప్రపంచములో అన్నిచోటులవారును నిజస్థితిని చూచుటకు ద్వారము తెరవబడును. స్థితిగతులు యిప్పటికంటె యెక్కువ స్పష్టముగా అందరికిని గోచరించును. ఇండియాకు సంబంధించిన సమస్యలను తమకిష్టమైన రీతిని పరిష్కరించుటకు భారత నాయకులకు అన్ని అవకాశములను బ్రిటను దొరతనమువారు గలుగజేసినను కూడా వారు వాటిని వుపయోగించుకొనని యెడల ఆ బాధ్యత యంతయును భారత నాయకులమీదనే యుండగలదు.

ఇండియాతో సమాధానం

—(*)—

ఇదే ఇప్పుడు ముఖ్య సమస్య

'డెయిలీ వర్కరు' హెచ్చరిక

(మా ప్రత్యేక విలేఖరి)

లండను, మార్చి 6:—

ఈదీక్షవలననిర్బంధములోనే గాంధిగారు మృతినొంది యుండినయెడల భారతీయుల కందరికిని బ్రిటిషువారిపట్ల ప్రబలతమమైన ద్వేషము కలిగియుండెడిది. ఇప్పుడు తప్పినది. బ్రిటనుదొరతనమువారు వెంటనే భారత రాజకీయనాయకులను సమాధానపరుచుటకు పూనుకొనవలెను. ఇది ముఖ్యతమమైన విషయము. అని నేడు డెయిలీ వర్కరు పత్రిక ప్రధానవ్యాసములో వ్రాసెను.

న్యూసు క్రానికలు పత్రిక

నిన్నటి న్యూసుక్రానికలు పత్రికలో సి. రాజగోపాలాచారిగారి ప్రకటన వెలువడినది. సి. ఆర్ గారిటుల వ్రాసిరి. "ఈయుద్ధము ముగియుటకు, పూర్వమే యిండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యము లభించవలెను. యుద్ధము ముగిసినపిమ్మట బ్రిటను దొరతనమువారు యిండియా విషయమును తలవనే తలవరు." గాంధిమహాత్ముని వెంటనే వదలవలెననుటకును యుద్ధము ముగిసినపిమ్మట కూడా యిండియా విషయములో బ్రిటను దొరతనమువారు యిప్పటివలెనే సామ్రాజ్యపద్ధతినే అవలంబిస్తూ వుంటారని భారతీయులందరును గట్టిగా నమ్ముచుండుటకును గల కారణముల నన్నిటిని రాజగోపాలాచారిగారి ప్రకటనలో వివరించిరి. ఈ ప్రకటన నిన్న న్యూసుక్రానికలు పత్రికలో వెలువడిన పిమ్మట లండనులో రాజకీయ నాయకులు యిండియాను గురించి మరల శ్రద్ధగా నాలోచిస్తున్నారు. అసత్యములైనవార్తల నన్నిటిని పూర్తిగా ఖండిస్తూ సి. ఆర్. గారు దీనిలో వ్రాసిరి.

ఇతర పత్రికలు

గాంధిమహాత్ముడు నిరాహారదీక్షను ప్రారంభించి నప్పటినుండియును బ్రిటను దేశములోని పత్రికలు ముఖ్యముగా కన్సర్వెటివు పక్షమువారి పత్రికలు మహాత్ముని నిరాహారదీక్ష యెంతమాత్రమును గమనింపదగిన విషయము కాదనే ధోరణిలోనే వ్రాయుచున్నవి.

అమెరికాపత్రికలు

మహాత్ముడు నిరాహారదీక్షను చాలించి నప్పటినుండియును అమెరికా సంయుక్త రాష్ట్రములలోని పత్రికలు తామేమామహా వుద్ధరిస్తున్నట్లు అహంభావముతో కూడిన ధోరణిలో యిండియానుగురించి వ్రాయుచున్నవి "బ్రిటనుదొరతనమువారు యిండియా పట్ల వుదారభావముతో పనిచేయవలెను." అని కొన్ని పత్రికలు వ్రాసినవి. "ఈదీక్ష గాంధిగారి చాంబికపద్ధతులలో మరినకపద్ధతి అని బ్రిటనుదొరతనమువారు నిశ్చయించిరి. అందువలననే గాంధిగారిని యెట్టిషరతులును లేకుండ వెంటనే వదలవలెనని మిక్కిలి హెచ్చుమంది బ్రిటనుయిండియా దొరతనములవారికి వేలకొలది తంతివార్తలను పంపినను వారు వాటిని యెంతమాత్రమును లెక్కచేయనేలేదు. గాంధిగారి దీక్షనుగురించిన సమాచారము వార్తాసంఘముల యేజెంట్లు కల్పించిన పుక్కిటిపురాణమేగాని యిది నిజముగా జరుగలేదు. అని అమెరికా సంయుక్తరాష్ట్రములలోని ప్రజలలో అత్యధికసంఖ్యాకులు అనుకుంటున్నారు." అని నేడు షికాగో ట్రిబ్యూనుపత్రిక వ్రాసినది.

'ట్రూత్' పత్రిక సూచన

లండను, మార్చి 6:—

ట్రూతు అనే వారపత్రికలో నిన్న ప్రకటించబడిన వక్వ్యాసములో యిటులన్రాయబడెను.

యుద్ధము ముగియువరకును భారత రాజకీయ సమస్యనురించి చర్చించుటవలన యెట్టి ప్రయోజనమును కలుగదు. గనుక దీనిని గురించిన చర్చ పూర్తిగా నిలిపివేయబడెను. అని బ్రిటను దొరతనమువారు వెంటనే ప్రకటించవలెను.

యుద్ధము ముగియువరకును యిండియాలో వక్కవ్యక్తియే రాజప్రతినిధిగాను ప్రధానసేనానిగాను కూడా పనిచేయుచుండవలెను.

బర్మాపై వెద్దయెత్తు దండయాత్ర

వర్షాలవల్ల ఇప్పట్లో సాధ్యంకాదు

చైనా సహాయులకు కొంతకాలం ఆగాలి

స్టాలిన్‌ప్రధానికి "మార్షల్" బిరుదు

లండను, మార్చి 6:—

స్టాలిను ప్రధానికి సోవియట్ సేనాధికార వర్గమున "మార్షల్" పద వొసగుచు సోవియటుప్రభుత్వం ప్రత్యేక మొక ప్రకటన గావించెనని మాస్కో రేడియో ప్రకటించెను:—

ప్రమాదం లేదు

దక్షిణభారత విమానాధికారి అభయం

బెంగుళూరు, మార్చి 6:—

"దక్షిణ ఇండియాపై దురదృష్టవశాత్తు ఏమయిన దాడివచ్చినా మా రక్షణ యేర్పాటులు సిద్ధంగా యున్నవి. తగు శాస్తిచేసి పంపెదము." అని ఎయిరుకమడోరు పి. హెచ్. మాకువర్తుగారు దక్షిణ యిండియాలో ఒక విమానదళాధికారి పత్రికావిలేఖరుల సభలో తెలిపిరి. "ఇపుడేమి జరుగనేరదు. నిరుకు చాలా భయంగా నుండెను. కాని యీ యేడంత ప్రమాదంలేదు." అని చెప్పిరి.

పైన సేలను విమానాలు కనబడకపోగానే రక్షణయేర్పాటులు లేవనుకోరాదు. సేల విమానాలు దినటకు దాగుటకు తగు యేర్పాటులన్ని పూర్తియగుచున్నవి. అవసరమయినపుడు విమానాలు ప్రపంచంలో ఏ ప్రాంతం నుండైనా వచ్చి యీ విమానాశ్రయాలను ఆక్రమించి దేశాన్ని రక్షించగలవు. ఈ మధ్య ఇంగ్లాండునుండి వస్తున్న విమానాలు త్రోవలో మధ్యధరా సముద్రంలో శత్రు జలాంతర్గాములను ముంచినవి. అని మాకువర్తు గారు తెలిపిరి.

మన విమానాలు తరుచు దూరంపోయి వేగు చూసివస్తున్నవి. కనుక అకస్మాత్తుగ శత్రువు ఇండియాపై దాడిచేయజాలదనిరి.

చైనాయుద్ధం

ఇచాంగుకు ఆగ్నేయంగా పోరు

చుంకింగ్, మార్చి 6:—

ఇచాంగుకు ఆగ్నేయంగా గల జపానీయుల స్థావరములపై చైనీయసేనలు దెబ్బతీస్తున్నవని చైనీయప్రకటన తెలుపుచున్నది. శత్రువుకు ఎక్కువనష్టం కలిగెను. ఇంకా పోరాటం సాగుచున్నది. యాంగ్‌ట్సినది టుంగ్‌టింగ్ తటాకమును కలియచోట యుండే జపానీయ స్థావరముపై మరొక చైనీయదళము దాడి గావించెను.

జర్మనీపై దాడి

లండను, మార్చి 6:—

పడమటి జర్మనీపై రాయలు విమానాలు నిన్నరాత్రి దాడిచేసి పలుచోట్ల బాంబులు వేసినవని జర్మను రేడియో తెలిపెను. జర్మనీపై వరుసగ పదిరాత్రులనుండి యిట్టి దాడులు పారిశ్రామిక కేంద్రాలపై జరుగుచున్నవి.

4 వ తేదీరాత్రి నేపల్సునగరంపై బారీ బాంబరులదాడి జరిగెను. నాలమంటలు లేచెను. ఒకవిమానం తిరిగిరాలేదు.

మాంగ్లా, మార్చి 6:—

ఇకమీదట వానల కాలమగు నన్నము కావుండుటచేత బర్మాలోయను తిరిగి పట్టుకొనేందుకు బర్మాపై పెద్దఎత్తు దండయాత్రయిపుడు సాధ్యపడని కారణమున వైశాఖదేశం యుద్ధసామగ్రి సప్లయిలకుగాను యీ సంవత్సరం అంతమై క్రొత్త సంవత్సరం ప్రారంభమయ్యేవరకు బహుశా వేచియుండవలసివచ్చునని మాగ్లానుండి ఆసోసియేటెడు ప్రెసు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. చైనా విమానాశ్రయాలనుండి జపానుబాంబులు వేయుటకు వెళ్లే విమానాలకు కావలసినంత పెట్రోలును ఇండియా నుండి చైనాకు విమానాలలో తీసికొనిపోవుట కష్టము. చైనాలో సరియైనబాటలు, రైల్వే మార్గాలు లేకపోవుటవల్ల చైనాలో దూరముగా నుండే విమానాశ్రయాలకు పెట్రోలును విమానాలలోనే గొంపోవుట సాధ్యము కాకున్నది.

అరఖాన్‌రంగంలో 6 వారాలలో పడే వానలకు పూర్వమే సుస్థావరమును పట్టుకొనేందుకు ఉభయసేనలు ఒకదాని నొకటి వంచింప యత్నించుచున్నది. అంతవరకు తీవ్రపోరాటం కొంతసాగవచ్చును. ఆలోగా ఉభయ సేన లెట్టివిజయాలు సాధించగల్గినను చిట్టగాంగు, అక్యాబుల మధ్యగల మన సేనలు వానాకాలమున అక్కడ విశేషకష్టాలను పెడుకొనక తప్పదు. అక్కడి ప్రాంతాలలో దాదాపు 200 పడుసులవాన కొన్ని మాసాలలో పడుసు ఇప్పటికే మలేరియావల్ల ఎక్కువ నష్టము ఉభయపక్షాలకు కలుగుచున్నది. వానకాలంలో మలేరియా బాధ మరింత ఎక్కువ కాక తప్పదు. వానలవల్ల బురద అయ్యే కొద్దిలో సప్లయిలు అందజేయుట కష్టము గత సంవత్సరాంతమునాడే పెద్ద ఎత్తు దండయాత్ర సాగియుండిన యడల అప్పటికి దిట్టమైన రక్షణలు లేనట్టి అక్యాబును బహుశా పట్టుకొనుటకు సాధ్యపడి యుండవచ్చును. కాని యిపుడు జపానీయు లక్కడి మంచి సేనలు ఫిరంగులు చేర్చి రక్షణలను బలపరచియున్నందున దానిని పట్టుకోడం కొంత కష్టకార్యమగును.

బర్మాపై ఆర్. ఏ. యఫ్. దాడి

న్యూఢిల్లీ, మార్చి 6:—

మార్చి 5-వ తేదీని ఆర్. ఏ. యఫ్ బాంబరు విమానాలు పోరాట విమానాలు అక్యాబు ప్రాంతం మీదికి వెళ్లిదాడి జరిపెను. ఒక బ్రిటిషు విమానదళము జపానీయ పోరాట విమానాలు అటకాయించెను. మన పోరాట విమానాలు వెంటనే వాటితో పోరుసలిపి కనీసం ఒక శత్రు విమానమును నాశమొనర్చెను. మరికొన్ని శత్రు విమానాలు చాలా చెడిపోయెను. రెండోదళం కాడాంగ్ వద్ద నొక శత్రు విమానమును ఎదుర్కొని దానిని పడగొట్టెను.

పోరాట విమానాలు కతాబ్లా లో అరఖాన్ యుద్ధరంగంమీద పహారా వెళ్లి రచ్చెను.

నిన్న రాత్రి కొన్ని బాంబరు విమానాలు తాజి జంక్షను రైల్వే యార్డును బాంబు చేసెను. అన్ని బాంబులు సూటిగా లక్ష్యాలకు తగిలెను. కాని మేఘాలు దృష్టికి అడ్డముగా నుండినందున ఫలితాలు కానరాలేదు.

ఒక బ్రిటిషువిమానం తప్పిపోయెను.

విజయానికి విమానాలు

లండను, మార్చి 6:—

"విజయానికి విమానాలు" ఉద్యమ ప్రచారము నేడు ప్రారంభింపబడినపుడు బ్రాబజనుప్రభువు (అదివరకు విమానాల ఉత్పత్తి మంత్రి) ఉపన్యసించుచు, జర్మను పైన్యాలకు ప్రాణప్రదమగు రుమేనియను చమురు గనులను కొట్టగల బాంబరు విమానాలు గూడ మిత్రమండలికి గలవనిరి.

గోల్డెన్
మంచి గంధము
దివ్యమైన టాయిలెట్ సబ్బు
శ్రేష్ఠమయిన తైల్లు మంచి గంధపునూనెతోను ప్రత్యేక ద్రవ్యములతోను క్రొత్తవిధముగా తయారుచేయబడినది.
అద్వితీయమైన ఆకారము, వాసనగల సరిక్రొత్త సబ్బు.

బెంగాల్ కెమికల్ వారి ప్రొడక్టు
మద్రాసు ఏజంట్లు:— యస్. దేశాయిగౌండర్ అండ్ కంపెనీ, 17, టేలర్స్‌రోడ్, కీల్పాక్, మద్రాసు.

వావివరుసలు మర్చి
తితిన
నేడు
తప్పక చూడండి

టెండరులు

మద్రాసు కార్పొరేషను ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు

పట్టణములో, పలుచోట్ల, మద్రాసు కార్పొరేషనువారిచే నిర్మింపబడిన స్ట్రీట్ లైటింగ్ మెయిన్ల, సరుగుడు కడ్డీలపైన సరుగు తడికలు వేసి, 76,500 ఆర్. అడుగులు కప్పులు వేయుటకు ది 19-3-43 మార్చి 15 వ తేదీ సోమవారం సాయంత్రం గం. 3 ల వరకు మద్రాసు కార్పొరేషను కమిషనరుగారిచే రిప్పన్ భవనములలో, వారి ఆఫీసునందు టెండర్లు తీసుకొనబడును.

టెండరుఫారం, స్పెసిఫికేషన్లు వగైరాలకు మద్రాసు కార్పొరేషను ఎలక్ట్రికల్ ఇంజనీరుగారివద్ద పెట్టు ఒక టిండికి రు. 1-8-0లు చెల్లించి తీసుకొనవచ్చును. అట్టి ఫారాలలో పంపి ఆ ఫారాలలోని షరతులకు అనుకూలంగా పంపిన టెండర్లే అంగీకరించబడును.

రిప్పన్ భవనములు, 1943 మార్చి 3. } బి. పుల్లారెడ్డి, కమిషనరు.

పాలకొల్లు మునిసిపాలిటీ 1943-44

సం॥మునకు అచ్చుపనికి సీలుచేయబడిన టెండర్లు ది 15-3-43 తేదీ పగలు 4 గంటల వరకు మునిసిపల్ కమిషనరుగారిచే తీసుకొనబడును. ఒక్కొక్క టెండరుకు రు 1 యి చెల్లించే యడల టెండరు ఫారములున్నూ షరతులున్నూ పొందగలరు.

మునిసిపల్ ఆఫీసు, పాలకొల్లు 27-2-43. } కమిషనరు.

నోటీసులు

అనంతపురం జిల్లా జడ్జి కోర్టు

O. P. 9/43

పిటీషనరు:—రబియాబీ.

రెస్పాండెంట్లు:—1. మురాద్ సాహెబ్, 2. మహబూబ్‌బీ, 3. ఖాదర్ సాహెబ్, 4. సిరన్ సాహెబ్, 5. మహమ్మద్ ఖాసీం సాహెబ్, 6. జహరానీ, 7. జులైఖానీ, 8. జైతూనీ.

పై నెంబరులో అర్జీదారుని పెనిమిటి అగు లేటు టి. షేకుహైదర్ పోస్టల్ ఇన్సూరెన్సులో 500-0-0 రూపాయలకు ఇన్‌సూరు చేయుండి చనిపోయినందున, సదరి మొత్తమును రాబట్టుకొనుటకుగాను, సక్‌సెషన్ సర్టిఫికేటు పొందుటకుగాను పై కోర్టులో అర్జీ పెట్టుకొన్నది. సదరి అర్జీ ఆక్షేపణలకుగాను 11—3—43 తేదీని వాయిదా జేసినారు. గాన ఆక్షేపణ లున్న యెడల పై తేదీలలో తెలుపుకోవలసినదిగా యెల్లరకు యీ నోటీసు మూలముగా తెలుపబడినది.

కె. వి. వేమారెడ్డి, పిటీషనరు తరపు అడ్వొకేటు.

అమలాపురం సబార్డినేటు జడ్జికోర్టు

I. A. No. 88 of 1943

O. S. No. 37 of 1941

వాది:-కలిశిండి సత్యనారాయణరాజుగారు, ప్రతివాదులు:-పెమ్మెత్స రంగరాజుగారు వగైరా.

పై నెంబరు పిటిషనులో శ్రీ కోర్టు వారి ఆర్డరు ననుసరించి తూర్పుగోదావరిజిల్లా అమలాపురంలో కంచర చెఱువు గట్టున యున్న శ్రీ కుసుమ హరనాథ రైసు మిల్లు తాలూకు మంచి వర్కింగు ఆర్డరులో నున్న (1) నెం 37228 రు Robson cold starting crude oil engine 44 H. P. గలదియు, దానికి సంబంధించిన యావత్తుపరికరములును, self starter pump సహా (2) Sheller system with all its accessories ను 14-3-1948 తేదీ పగలు 3 గంటలలగాయితు అమలాపురం సబు కోర్టువద్ద రిపీవరు సైన నాచే బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు పాట మొత్తము వేలము కొట్టివేయబడిన వెంటనే కట్టించవలెను. ఇంజను వగైరాలు మార్చి నెల 12, 13 తేదీలలో పాటదలచుకొన్నవారు పరీక్ష చేసికొనవచ్చును. పాట షరతులు వగైరా పై తేదీలలో గాని పాట సమయమున గాని నావలన తెలిసికొనవచ్చును. పై రెండు అయితములు విడివిడిగా వేలము వేయబడును. కాబట్టి యెవరైనను పాడుకొనవచ్చునని యింగుమూలముగా తెలియజేయడమైనది.

పుంగళంపల్లి వీరభద్రరావు, అడ్వకేటు, రిసీవరు. అమలాపురం, 5-3-1943.

"సిఫిలిన్" [illegible]

"నిగారాల్" [illegible]

HIMALAYAN RESEARCH LABORATORY, SIRAJGUNJ - BENGAL.

ట్యూనీసియా యుద్ధం:

మిత్రసేనలు పిచాన్ ప్రవేశించినవి

ఉత్తరట్యునీషియాలో బ్రిటిష్‌సేనల తిరోగమనం

లండను, మార్చి 6:—

నిన్నటిదినం మిత్రసేనలు తూర్పువైపు పుగముందుకు నడచి కైరానుకు 20 మైళ్ల పశ్చిమమునున్న పిచాన్ నగరం ప్రవేశించినవి. ఈపిచాన్ నగరము జర్మనివారు ఆక్రమించికొనియున్న ఉస్టల్టియికొండకు దక్షిణపు వైపునున్నది. మరియొక వైపునుండి పురోగమనము సాగించుచున్న స్వతంత్రఫ్రెంచి సేనలు ఈనగరమునకు 20 మైళ్లమీరమనున్నవి. మిత్రసేనలు 9 దినాలలో 70 మైళ్లు ముందుకు నడచి ఈనగరాన్ని స్వాధీనపరచుకొనినవి. రోమెలు సేనలకు అధికమగునష్టం కలిగినది.

ఆక్సిసుసేనల విజయం

ఉత్తరట్యూనిషియాలో పెజ్జినేను నగరాన్ని శత్రుసేనలు స్వాధీనపరచుకొనినట్లు ప్రకటింపబడినది. ఈప్రాంతమునందున్న బ్రిటిషుసేన 7 మైళ్లవరకు వెనుకకుపోయిట మేరప్రదేశం చేరుకొనినది.

ట్యూనీషియాలో ఇతరరంగాలలో గస్తీ సంఘర్షణలు మాత్రం జరిగినట్లు ప్రకటింపబడినది.

రోమెలు సేనల విజృంభణ

బ్రిటిష్ 8 వ సైన్యంపై రోమెలు సేనలు నేటివరం విజృంభణ సాగించినట్లు ప్రకటింపబడినది. ఆలమనులో తన సేనలు ఓడగొట్టబడినప్పుమ్మట మరల రోమెలు విజృంభణకు ప్రయత్నించడ మిదియే। మొదటిపర్యాయం. ఈ విజృంభణలో నిన్నటిదినం బ్రిటిషు సేనలు 41 జర్మనుటాంకులను ధ్వంసమొనర్చినట్లు ప్రకటింపబడినది.

ద. ట్యూనీషియా

దక్షిణ ట్యూనీషియాలో గస్తీదళాలకు గాప్సను రెండుమైళ్లదూరం ఉత్తరాన సంఘర్షణ జరిగినది.

బ్రేజిలునౌకలు మునుగుట

న్యూయార్కు, మార్చి 6:—

అఫాన్సోపినా, అను ప్రయాణీకులనౌక, బ్రాసోలైడు అను సామానునౌక శత్రువుల టార్పెడోలచే ముంచబడినవని బ్రేజిలుప్రభుత్వం ప్రకటించెను. రెండింటి ప్రయాణీకులు రక్షించబడిరి.

వాషింగ్టను, మార్చి 6:—

దక్షిణ అమెరికాలోని లాటినురాజ్యము లందు ఏర్పరచుకొన్న అమెరికను సైనిక శిబిరాలను స్థిరంచేసి అమెరికా అంతా తమవశం చేసుకొనుటకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నించుచున్నదని జర్మనులు ప్రచారం చేస్తున్నారు. అటువంటి ఉద్దేశం అమెరికాకు లేదని పనిమటి అర్థగోళం రక్షణకే యీ శిబిరాలు స్థాపించబడినవని అసిస్టెంటు సెక్రటరీ సమ్నరువెల్సుగారు నేడు తెలిపిరి.

1945 లోగా అమెరికా యుద్ధనౌకలు పూర్తియగును

వాషింగటను, మార్చి 6:—

అమెరికా నౌకాదళశాఖ కార్యదర్శి కర్నలు నాక్సుగారు అధ్యక్షున కందజేసిన వార్షికనివేదికలో, ఉత్కృష్టమయిన అమెరికను నౌకా నిర్మాణ కార్యక్రమం యిపుడు అతివేగిగ జరుగుచున్నది. ఇందు తలపెట్టబడిన క్రొత్త యుద్ధనౌకలలో కొన్నయిన 1946 లేక 1947 లోగా పూర్తి కావనిమొదట ఎంచబడెను. నష్టాలను లెక్కచూసుకున్నా 1945 ఆఖరుకి ఆ మెరికా యుద్ధ నౌకాదళం 1439 లో యుద్ధం ప్రారంభమయి నప్పటికన్న నాల్గురెట్లు అధికంగా నుండును.

ఆఫ్రికాలో కమ్యూనిష్టులగూర్చి చర్చ

కేపుటవును, మార్చి 6:—

దక్షిణాఫ్రికా శాసనసభయందు నేడు జాతీయపక్షంవారు ప్రతిపాదించిన తీర్మానం 41-36 వోట్లతో ఓడిపోయెను. యూనియను ప్రభుత్వం రష్యాతో రాజకీయసంబంధ లేమీ కొనక, దేశంలో కమ్యూనిష్టుల నర్వల నణచివేయాలని సేమనలిష్టుపార్టీవారు తీర్మానం ప్రతిపాదించిరి. మంత్రి డా॥ కోలను గారు దేశంలో అరాచకంతేకుండా చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించుచు గావించిన సవరణ 44-35 వోట్లతో అంగీకరించబడెను. మహామంత్రి లాగున్నగారు ప్రస్తావించుచు ద. ఆఫ్రికాలో నున్న రష్యాప్రభుత్వ రాయబారులు చాల మర్యాదగ ప్రవర్తించుచున్నారనియు, కుట్రలు చేయలేదనియు, సేమనలిష్టుపార్టీ వారు రష్యాకు అనుకూలంగా ప్రచారంచేయుటకు శిక్షణలను పోషగించుటకు యీతీర్మానం గావించుచున్నారనియు, కమ్యూనిస్టు భయంకల్పించి సంయుక్తరాజ్యాల సభ్యులను చెడగొట్టుటకు జర్మను ప్రచారంలో ఒక భాగమే యీ తీర్మానమనియు చెప్పిరి.

సైనికవ్యయ విభజనము

(1-వ పేజి తరువాయి)

సర్ హెన్రీ హెన్సన్ ఇమాంచు

భారతదేశము యొక్క ఖర్చును, బాధ్యతలను తగ్గింపవలెనని హెన్సన్ ఇమాంచు గారు అన్నారు. పోలీసు శాఖకు బడ్జెటులో చేయబడిన యేర్పాటులను ఆయన తీవ్రముగా విమర్శించెను.

పండిత కుంజ్రూగారు

పండిత కుంజ్రూగారు సైనిక ఖర్చు విషయమై ప్రస్తావించిరి. సైనిక ఖర్చంతయు ప్రభుత్వమువారి చేతాదాయమునుండి భరించుచుండగా రెవన్యూ ఖర్చుని, పెట్టుబడిఖర్చుని దానిని విభాగించుట సమంజసము కాదు. ఖర్చు పంచుకొను పద్ధతి, విమానాశ్రయములు మున్నగువానికి ఖర్చు హెచ్చించు పద్ధతి బ్రిటను-భారతవ్యయ విభాగ ఒడంబడికకు అనుగుణముగా లేవు. భారతదేశము చాల ఖర్చుభరింపవలసివచ్చుచున్నది. ఇకముందు భారతదేశముపై యెట్టిభారము మోపబడునో తెలియదు. బర్మా, మలయాలను తిరిగి జయించునుద్దేశ్యముతో దేశములో నింతసేన నట్టిపెట్టిరి. కనుక ఈసేన ఖర్చును బ్రిటిషు ప్రభుత్వమువారు భరింపవలెను. దేశము అస్వతంత్రముగా నుండవలసినచో యింతఖర్చువల్ల భారతదేశమునకు ప్రయోజనమేమి? దేశరక్షణ బుణపత్రములను ప్రజలు యెక్కువగా కొనకపోవుటకు కారణము ఆవిశ్వాసమే. భారతదేశముతో సమాధానపడు పద్ధతులను ప్రభుత్వమువా రవలంబించుచో వారికి ఫుష్కలముగా ద్రవ్యము లభించును అని కుంజ్రూగారు చెప్పిరి. క్రొత్త పన్నులను ఆయన విమర్శించి ప్రభుత్వమువారు హెచ్చు లాభాల పన్నును హెచ్చింపవలసి యుండెననియు, పొగాకు, వనస్పతిపై పన్నులు విధించుటకుబడులు, రాబడులపై పన్ను విధింపదగిన పరిమితిని తగ్గింపవలసియుండెననియు చెప్పెను.

అమెరికాతో చేసికొను అరువు కవులు ఒడంబడిక విషయమై ప్రస్తావించుచు, ఈ ఒడంబడికద్వారా భారతదేశము వహింపవలసిన బాధ్యత, భారతదేశముయొక్క శక్తికిమించి యుండరాదని పండిత కుంజ్రూగారు చెప్పిరి.

చర్చకు ఆర్థిక సభ్యుని ప్రత్యుత్తరము

చర్చకు ప్రత్యుత్తరిస్తూ మెసుసుచు సర్ జర్మి రెయిన్ మెనుగారు రిట్లు చెప్పిరి :—

నోట్ల చెలామణి పెరిగిన విషయమై నేను ఆత్మసంతృప్తి జెందియున్నాను. విషయము చర్చవల్ల స్పష్టమగుచున్నది. కాని ఈ మాట నిజము కాదు. చెలామణికి సంబంధించిన విషయములో అనేక కష్టములున్నవనియు, దూరదృష్టితో నానిని పరిష్కరింపవలెననియు, నిర్మాణాత్మకమగు ప్రతిక్రియలు కనుగొనవలెననియు నేను తలచుచున్నాను. దేశప్రజల కొనుగోలుశక్తి విశేషముగా నున్నది. ఈద్రవ్యమును బ్రుణములు చేయుటవల్లగాని, పన్నులు విధించుటవల్లగాని ఆకర్షింపవీలగును. ధరలకు స్థిరత్వ మేర్పరచుట మరియొక పద్ధతి. కేవలము ధరల కంట్రోలు మాత్రమే గాక సప్లయి లన్నిటి పైనను కంట్రోలు విధింపవలసి యున్నది. కూలిని, ధరలను, లాభములను వస్తువినియోగమును, అన్నిటిని కంట్రోలు చేయవలెను. ఇందుకు నియంతలకు గల అధికారములు కావలెను. నా శక్తికొలది ఈ సమస్యలను పరిష్కరింప బూనుకొనియున్నాను. ఆత్మసంతృప్తి జెందియుండలేదు.

ఆర్థిక ఒడంబడిక

ఆర్థికఒడంబడికవిషయము, ముఖ్యముగా భారతదేశములోని బ్రిటిష్‌సైనికుల ఖర్చువిషయము పలువురు ప్రసంగించిరి. ఈ ఖర్చు బ్రిటను భరింపవలెనని యనుచున్నారు. దేశములోని సైన్యముల ఖర్చును బ్రిటిష్ ప్రభుత్వము, ఇండియా ప్రభుత్వము పంచుకొనుచున్నా రని జ్ఞాపకముంచుకొనవలెను. ఫిరంగులు, విమానములు, టాంకులు బ్రిటను ఉచితముగా యిచ్చుచున్నది. దేశరక్షణ కవసరమగు సైనికుల జీతములను, ఖర్చులను భారతదేశము భరించుచున్నది. వారి శిక్షణము, వారికి కావలసిన యంత్రసామగ్రి, ఖర్చు బ్రిటను భరించుచున్నది. భారతదేశమునకు ఉపద్రవ మేర్పడియుండుటవల్లను, ఈ ఉపద్రవమును తొలగించుటకు గొప్పసైన్యము లవసరమగుటచేతను గత సంవత్సరము సైనికఖర్చు అనుకొన్నదానికంటె హెచ్చయినది. యుద్ధములో తగులకున్న మలేదేశస్థులైనను దేశరక్షణమును ప్రధానముగా నెంచునో లేక అందుకనుఖర్చు ప్రధానముగా నెంచునో విచారింపుడు. ఇతర దేశఖర్చు కంటె మనదేశఖర్చులు చాల తక్కువ.

యుద్ధానంతరము మనకు ఉపయోగకరములగు పునర్నిర్మాణమునే మనము చేసికొనుచో దానికి కావలసిన ద్రవ్యమంతయు మనమే సొంతముకు పెట్టుబడి పెట్టుకొనగలరు? అప్పటి స్థితిగతులు తెలియవు. కనుక బ్రిటను సహము, ఇండియా సహము భరింపవలెను యేర్పాటు భారతదేశమునకు సప్తజాయకము కాజాలదు.

బ్రిటనులో సామ్యము ముంచెత్తుచు ప్రభుత్వమువారు వినియోగించు నధికారముండవలెనని కోరబడినది. ఇందువిషయమై ముందేర్పడు ప్రభుత్వములకు ప్రతిబంధకము లెందుకుండవలెనో నాకు తెలియుటలేదు.

యుద్ధసమయములో కస్టమ్సు శాఖపనులు విపరీతముగా పెరిగిపోవుటవల్ల కస్టమ్సు శాఖ ఖర్చు పెరిగినది. దేశములో జరుగుచున్న రాజకీయసంఘటనలవల్ల పోలీసుశాఖ ఖర్చు పెరిగినది.

ఆహారోత్పత్తికి గ్రాంటు

ఆహారోత్పత్తికి 50 లక్షలు మాత్రమే ప్రత్యేకించిరని సభ్యులు చెప్పిరి. ఎక్కువ ద్రవ్యము ప్రత్యేకించుటవల్ల ఆహారసమస్య పరిష్కారమగుచో, నట్లు చేయ ప్రభుత్వమువారు సిద్ధముగా నున్నారు. ఈద్రవ్యము ఉపయోగకరముగా వినియోగముకావలెనని మాత్రము ప్రభుత్వమువారు తలచుచున్నారు.

అమెరికాతో ఒడంబడిక

అమెరికాతో పరస్పర సహాయఒడంబడిక చేసుకొనునప్పుడు యుద్ధానంతరము భారతదేశము యొక్క ఆర్థిక విధానమునకు ఆవశ్యకమైన ఆటంకము లుండరాదను విషయమును ఇండియా ప్రభుత్వమువారు గ్రహించుచున్నారు. యుద్ధానంతర ప్రసంగములో మరల యుద్ధము లు జరుగకుండచేయు అంతర్జాతీయ ఆర్థిక యేర్పాటు లనేకముండును. ఆ యేర్పాట్లలో భారతదేశమునకుగూడ తగిన స్థానము లభించును. భారతదేశము యొక్క ప్రత్యేక ఆర్థికస్థితులు నుద్దేశింపబడవు.

సభ బుధవారమువరకు వాయిదాపడినది.

అరెస్టులు - శిక్షలు

గంగాధరరావు దేశపాండ్యాగారి కుమారుని అరెస్టు

హుబ్లీ, మార్చి 6:—

కర్నాటకములో కాంగ్రెసు ప్రధాన నాయకుడైన గంగాధరరావు దేశపాండ్యాగారి కుమారుడు మోహనరావు దేశపాండ్యాగారిని నేడు బెల్గాంలో పోలీసువారు అరెస్టుచేసిరి. బెల్గాంలో నలుగురు కేకలువేస్తూ కచేరివద్దకు వెళుతుండగా వారిని కూడా అరెస్టుచేసిరి.

అప్టీలో డాకుబంగళాను తగులబెట్టిన కేసులో తీర్పు

వార్ధా, మార్చి 6:—

1942 ఆగస్టునెల 16 వ తేదీని కొందరు అప్టీ అనే స్థలములో డాకుబంగళాకు నిప్పుపెట్టిరి. అది తగులబడినది. పోలీసువారు 16 మందిమీద కేసుచేసిరి. ఈ కేసులో నేడు తీర్పు చెప్పబడెను. ఏడుగురికి రెండు నెలలు మొదలు 18 నెలలవరకును జైలు శిక్ష వేయబడెను. పోలీసువారిని నంపిరని తేబడిన కేసులో వదలబడినవారిని నలుగురిని మరి అయిదుగురిని మొత్తము 9 మందిని మేజస్ట్రేటు వదలివేసెను.

కలకత్తాలో శిక్షలు

కలకత్తా, మార్చి 6:—

కలకత్తాలో నేడు ప్రధానరాజధాని మేజస్ట్రేటు ముగ్గురికి చెరి వక సంవత్సరము కఠినశిక్ష వేసెను. వీరివద్ద అక్రమ కరపత్రములు దొరికినవి. కలకత్తాలో వుండగూడదని పోలీసు కమిషనరు చేసిన వుత్తరువు నుల్లంఘించినందుకు మరి వకనికి ఆరునెలలు కఠినశిక్ష వేయబడెను.

హరిద్వారము దొమ్మికేసులో తీర్పు

మహారాన్పూరు, మార్చి 6:—

1942 ఆగస్టులో హరిద్వారములో దొమ్మి జరిగినది. ప్రజలు, దొరతనమువారి భవనములను నష్టపరిచి దొరతనమువారి కచేరీలోనున్న ధనమును తీసుకొనిపోయిరి. జిల్లాపోలీసు సూపరింటెండెంటును కొంతమంది కనిస్టేబులును కొట్టిరి. పోలీసువారు 48 మందిమీద మహారాన్పూరు జిల్లా జడ్జి కోర్టులో కేసు చేసిరి. ఈ కేసులో నేడు మొదటనే తీర్పు చెప్పబడెను. జడ్జి 14 మందిని వదలివేసెను. మిగిలిన 34 మందిలోను 18 మందిలో కొందరికి యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష వేసెను. తక్కిన వారికి వకరోజు మొదలు పెక్కు యేళ్ల వరకును జైలుశిక్ష వేసెను. అపూరవరలిద్దరును క్రిందికోర్టులో నేరము నంగీకరించిరి గాని జడ్జి కోర్టులో మరవకరీతిగా చెప్పిరి. అందువల్ల జడ్జి వారికిద్దరికినికూడా ద్వీపాంతరవాసశిక్ష వేసెను. తక్కిన 16 మందిని వదలివేసెను. మొత్తము 30 మందిని వదిలివేసెను. 18 మందికిమాత్రమే శిక్షవేసెను.

పూనాలో శిక్షలు

పూనా, మార్చి 6:—

గతనెల 17 వ తేదిని ఊరేగింపు జరిగినది. పోలీసువారు 24 మందిమీద కేసుచేసిరి నీలో 14 మంది యువతులకు మేజస్ట్రేటు నేడు చెరి మూడునెలలు కఠినశిక్షవేసెను. తక్కిన 10 మందివద్దను చెరి 2000 రూపాయలకు పూచీకత్తులను పుచ్చుకొని వారిని వదిలివేసెను.

1942 ఆగస్టునెల 13 వ తేదీని బారామతి వాస్తవ్యులు కొందరు యిళ్లను తగులబెట్టుట పోలీసువారిని కొట్టుట మొదలైన నేరములను చేసిరి. పోలీసువారు 14 నరిమీద కేసు చేసిరి. వీరిలో ముగ్గురు పరారీఅయిరి. తక్కిన 11 మందికిని నేడు చెరి 2 యేళ్లు కఠినశిక్ష వేయబడెను.

మిద్నాపూరు రెబెల్సు

బెంగాలు అసెంబ్లీ అధ్యక్షుని నిర్ణయం

కలకత్తా, మార్చి 6:—

బెంగాలు అసెంబ్లీలో యూరోపియను పార్టి నాయకుడగు డి. హెంద్రీగారు మిద్నాపూరులో "విద్రోహులు" నర్యలవలన ఎంతమంది చనిపోయిరని ప్రశ్నించిరి. "విద్రోహి" అను పదం ఎవరి నుద్దేశించి ఏ అధికారంమీద ఉపయోగించిరని నాకేనునేనుగారు (కాంగ్రెసు) ప్రశ్నించిరి. అధ్యక్షులు నామరాలిగారు బదులు చెప్పుచు, ఇంగ్లీషు భాషాసేనుగారికి గాని తనకుగాని మాతృభాష కాదనియు, రెబెలియను అర్థంలో యీ రెబెలు (విద్రోహి) అను పదం ఉపయోగింపబడినచో తప్పేకావచ్చును. కాని యీ ప్రశ్న తాను అధ్యక్షస్థానానికి రాకముందు అంగీకరింపబడినది అని తెలిపిరి.

పోలీసు చర్యలవలన ప్రజల నష్టాలకు హెంద్రీగారడిగిన సంఖ్యలకు వ్యత్యాసమెంతయని - డా॥ నలినాక్ష సన్యాలుగారడుగ, ప్రధాని సంఖ్యలు తెలియవనియు, అన్నివిషయాలు నిష్పాక్షిక విచారణ జరిపించి తెలిపెదమనియు నుడివిరి.

పంజాబుమంత్రులు కొందరును ప్రధానియు 6 వ తేదీని ఢిల్లీలో ఎం. ఎ. జిన్నాగారిని చూచిరి.

ఎం. ఎస్. ఆనీగారు వైస్రాయి సంఘ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చినవారు ఏపార్టికి చెందని నాయకులసభ స్థాయిసంఘ సభలో చేరిరి.

నెలరోజులవరకు సంపాదకీయ వ్యాసాలు ప్రభుత్వంవారికి ముందుగ చూపాలని ఉత్తరువు గడిచిపోయినందున కరాచీలోని "సింధు అబ్జర్వరు" పత్రిక 6 వ తేదీనుండి సంపాదకీయవ్యాసాలతో ప్రకటింపబడుచున్నది. ఆ నెల సంపాదకీయం వ్రాయడం మానింది.

డా॥ రాయి, రతీంద్రనాథుగార్లు కలకత్తా వచ్చుట

కలకత్తా, మార్చి 6:—

పూనా నుండి డాక్టరు బిధానచంద్ర రాయిగారును రతీంద్రనాథ టాగోరుగారును వారికుటుంబమువారును నేడు మధ్యాహ్నము కలకత్తా వచ్చిరి.

బిస్మార్కు సముద్రంలో మూడు జపానీయ క్రూయిజర్ల నష్టం

లండన్, మార్చి 7:—

బిస్మార్కు సముద్రంలో నాశమైన 22 శత్రువావలలో మూడు జపానీయ తేలిక క్రూయిజర్లు నష్టమైన వని అధికారరీత్యా తెలుపబడుచున్నది.

జాండ్రపేటలో ఆర్యవైశ్యమహాజనసభ

చీరాల, మార్చి 4:—

ఈపూరికి సమీపములోయున్న జాండ్రపేటలో ప్రథమ ఆర్య వైశ్య మహాజనసభ తెనాలి వాస్తవ్యులు శ్రీయుత కొమ్మూరి కాశీ విశ్వనాథశ్రేష్ఠిగారి అధ్యక్షతను జరుపబడినది. ఆ సందర్భములో ఆ పూరిలోని వాసవీగ్రంథాలయము ప్రారంభోత్సవం గుంటూరు పురపాలకాధ్యక్షులు రావు బహదూర్ తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారిచే గావింపబడెను. చీరాల పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీయుత పూటుకూరి ఉపేంద్ర సుస్తగారిచే గ్రంథాలయ పతాకోత్సవము జరుపబడెను.

సభకు చాలామంది ప్రేక్షకులు వచ్చిరి. వచ్చిన అతిథులకు ఆహ్వాన సంఘమువారు అల్పాహార విందు గావించిరి. (స్వ. వి)

బాపట్ల తాలూకాలో కలరా

చీరాల, మార్చి 4:—

ఇటీవల కొరంచేడు గ్రామములో కలరా చెలరేగినది. ఆరోగ్యశాఖా సమాచారము బట్టి 14 మందికి తగిలినట్లును అందు 7 గురు మరణించినట్లును తెలియుచున్నది. పరచూరు పంచాయతీ బోర్డు శానిటరీ ఇన్‌స్పెక్టరు పి. అంకాదాసుగారు వ్యాధి ప్రబలకుండా అన్ని ఏర్పాటులుచేసి సకాలములో తగిన చర్య తీసుకొనిరి. ఆ పూరిలో షుమారు 3012 మందికి ఇన్‌స్పెక్టరుగారు టీకాలు వేసిరి. ఇప్పటివరకు క్రొత్తకేసులు రిపోర్టు కాలేదు. (స్వ. వి.)

ధర్మవరంలో ఆహారపదార్థాల ధరలు

ధర్మవరం, మార్చి 4:—

పదార్థముల వలలు అమితములై పోవుచున్నవి. ముఖ్యముగా నీ ప్రాంతమున పెచ్చుగా లభించు చింతపండు మనుకు కి చింతపండులకు వెల హెచ్చినది. కవచిన తూరి యీకాలమునకు మణుకు 1-4-) మాత్ర మండినది. (స్వ. వి.)

స్థానికవార్తలు

అవ్వయి అనాథాశ్రమ వార్షికోత్సవం

శ్రీ యస్. వి. రామమూర్తిగారి ప్రసంగం

మదరాసు, మార్చి 7:—

డా॥ ఎస్. ముత్తులక్ష్మిరెడ్డిగారు స్థాపించిన అవ్వయి ఆశ్రమం 12 వ వార్షికోత్సవం ప్రభుత్వకార్యదర్శి శ్రీ శొంఠి రామమూర్తిగారి అధ్యక్షతను కడువైభవంగా జరిగింది. వార్షికనివేదికను శ్రీమతి పద్మాసిని వెంకట్రామనుగారు చదివిసిమ్మట శ్రీమతి సరోజిని నాయుడుగారు స్కూలునివేదిక చదివెను. శ్రీమతి సావిత్రి రాజనుగారు అనాథశరణాలయముల ఆవశ్యకతను గూర్చి తెల్పుచు దక్షిణాదిని క్రైస్తవ మిషనరీలు పనులు యిస్తామని చెప్పి పలువురు హరిజనులను యిస్లాంకి నిత మతంతీసుకోమని ప్రోత్సహించుచున్నట్లు తమకు లేఖవచ్చెనని తెలిపిరి. శ్రీమతి దుర్గాబాయిగారు అనాథశరణాలయములను నడిపించుటలోగల కష్టములను వివరించుచు, తమబోటివారు డా॥ ముత్తులక్ష్మిరెడ్డి, లేడీ వెంకటసుబ్బరావుగార్లను గాంచి ధైర్యం తెచ్చుకుంటూ వుంటామనిరి.

శ్రీ రామమూర్తిగారు మాట్లాడుచు డా॥ ము. రెడ్డిగారు సర్వెంటు ఆఫ్ ఇండియా అను బిరుదుకి తగియున్నారనియు, గొప్పవారికి సేవ సహాయంచేయడం కన్న పేదవారికి దయచూపి సహాయం చేయడం చాలకష్టమనియు, ఆమె అటు వంటి పనిచేయుచున్న దనియు, కష్టాలకు లక్ష్యపెట్టదనియు చెప్పిరి.

వెయ్యి సంవత్సరములు పైగా మన దేశం రాజకీయ చరిత్ర చాలా చీకాకులతో కూడియుండుటచే సాంఘిక మతవిషయములు చెనుకపడి యుండెను. ప్రజాభిమానం గల ప్రభుత్వం యేర్పడిన పిమ్మటనే సాంఘిక సమస్యలు గూడ ప్రభుత్వం పరిష్కరించే ప్రయత్నం జరుగును. రష్యాలో ప్రభుత్వమే సాంఘిక మతవిషయాలను నిర్ణయించును. అచటి అనాథ పిల్లలు లేరు. కాని సాంఘిక సమస్యలపై ఒక్కుమ్మడిగా ప్రభుత్వాధికారం పడుటలో కొన్ని చిక్కులు కలవు. మన దేశంలో యీసమస్యకు తగు పరిష్కార విధానం కుదురకపోదు. సంఘసంస్కారము అవసరములను ప్రజాసంస్థలే తీరుస్తూ, ప్రభుత్వసహాయం యెక్కువ బడయుచుండుట మంచిది." అని చెప్పి యీ విద్యాసంస్థ, అనాథాశ్రయం అభివృద్ధి చెందాలని కోరిరి.

ఈ ఆశ్రమమునందు బర్మానుండి వచ్చిన 50 మంది బాలబాలికలు గలరు. వారును యితరవిద్యార్థినులు కలసి కొన్ని వినోదప్రదర్శనములు గావించిరి. మొత్తం 150 మంది నివాసులున్నారు. అనాథలై పేదలై ఛాడవృత్తికి దిగకుండా యువతులను రక్షించుటకు యీఆశ్రమం ఉద్దేశింపబడింది.

వచ్చయ్యప్ప ధర్మముల వార్షికోత్సవం

మద్రాసు, మార్చి 7:—

వచ్చయ్యప్ప ధర్మముల వార్షికోత్సవం విద్యార్థులకు బహుమతుల ప్రదానం మార్చి 19 వ తేదీ సాయం. 5-30 గం. చెట్‌పట్టులో కాలేజి భవనమందు న్యా॥ యం. పతంజలిశాస్త్రిగారి అధ్యక్షతను జరుగును. శ్రీ సామి వెంకటాచలంచెట్టిగారు ఉపన్యాస మొసగెదరు.

రాకపోకలు

మదరాసు, మార్చి 7:—

దక్షిణ ఇండియాలో సప్లయిల కంట్రోలరు శ్రీ యం. పి. పాయిగారు నిన్నరాత్రి కొచ్చినకు వ్యవసాయశాఖ తాత్కాలిక డైరెక్టరు శ్రీ పి. వి. రామయ్యగారు కోయంబత్తూరుకు వెళ్లిరి.

మదరాసు గవర్నరు

మదరాసు, మార్చి 7:—

మదరాసు గవర్నరు సర్ ఆర్థరుహోప్ గారు లేడీహోప్ గారు నిన్నరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు

మద్రాసు, మార్చి 7:—

శ్రీ సి. రాజగోపాలాచారిగారు 9 వ తేదీ ఉదయం మంగళవారం ఎక్స్‌ప్రెస్‌లో బొంబాయి వెళ్లుచున్నారు. అచ్చట నాయకుల సభలలో పాల్గొందురు.

బందరులో శంకరవిగ్రహప్రతిష్ఠ

బందరు, మార్చి 8 —

శ్రీ శంకరాచార్యులవారి విగ్రహము మొన్నటిరోజు శ్రీ నాగేశ్వరస్వామి వారి ఆలయమందు, శ్రీ విమలానందభారతి స్వాములవారిచే ప్రతిష్ఠచేయబడెను.

శ్రీ విద్యారణ్య వేదాంత కాలక్షేపమందిరముయొక్క శంకుస్థాపనము సోమవారము నాడు బందరు సంగీత పాఠశాలా భవనమునందు శ్రీ విమలానంద భారతీస్వాములవారిచేత జరుపబడెను.

మందిరమునకు అయిన ఖర్చు షుమారు రు. 2000 లు, శ్రీ పురాణం కృష్ణమూర్తిగారిచేత, విరాళముగా ఇయ్యబడెను.

(స్వ. వి.)

టెండరు నోటీసు

కడపజిల్లాబోర్డు ఆఫీసునకు 1943-44

సం॥మునకు స్టేషనరీ, అచ్చు పనులను సప్లయిచేయుటకు యీ దిగువ సంతకము చేసినవారిచే ది 18-3-1943 వ తేదీ సాయంత్రము గం 5 లవరకు డిస్ట్రిక్టుబోర్డుఆఫీసులో సీల్డు టెండర్లు తీసుకొనబడును. పూర్తి వివరములకు రూ 1/- చెల్లించుచూ జిల్లాబోర్డు ఆఫీసునకు వ్రాసుకొనుడు.

జిల్లాబోర్డు ఆఫీసు, కడప. 2-3-1943 } రావుసాహెబ్ పి. రాఘవరెడ్డి, ప్రెసిడెంటు.

వేలం నోటీసు

త్రార్పుగోదావరి జిల్లాబోర్డు మేనేజిమెంటులోవున్న సత్రముల తాలూకు భూములు స్న 1353 ఫసలీ లగాయతు స్న 1357 ఫసలీ వరకు సాగుబడి నిమిత్తం వేలము వేయబడును. భూములవివరములు, వేలము పాట షరతులున్ను, ఏ యే తేదీలలో యెచ్చట జరుగునదిన్ను జిల్లాబోర్డు ఆఫీసులోగాని, లోకలుఫండు ఆఫీసైటు ఇంజనీర్ల ఆఫీసులోగాని, ఆఫీసు వున్నరోజులలో అడిగి తెలిసికోవచ్చును.

(సం.) బి. బి. సర్వారాయుడు, ప్రెసిడెంటు, డి॥ బోర్డు.

ఆర్ష రసాయనశాల, ముత్య

భారత్ బ్యాంక్, లిమిటెడ్.

(హెడ్ ఆఫీసు: ఢిల్లీ.

చెల్లించబడిన మూలధనం రు. 20 కోట్లు
జారీచేయబడిన మూలధనము రు. 15 కోట్లు
రిజర్వుతోటి మూలధనము రు. 13,52,69,500
రిజర్వుతో మూలధనము రు. 2,01,37,175

బ్రాంచీలు:—బర్మా, అలహాబాదు, అమృతసర్, బెనారస్, బెజవాడ, బొంబాయి, కాన్పూరు, ఢిల్లీ, (న్యూఢిల్లీ, పాత ఢిల్లీ), ఫిరోజ్‌పూరు, గౌహతి, హైదరాబాద్, కరాచీ, కలకత్తా, లాహోరు (మాల్, రంగూన్‌పేటు, మరియు కోట), లక్నో, లాయిలాపూర్, మీరట్, ముల్తాన్, పాట్నా, రావల్పిండి, షోలాపూర్.

అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారము నిర్వహింపబడును.

మద్రాసు బ్రాంచీలు:

జార్జిటౌన్ 110/111, ఆర్మీనియన్ వీధి. | మౌంట్ రోడ్ భారత్ బిల్డింగ్స్.

ఇందు ఫిక్సెడ్ డిపాజిట్లు స్వీకరింపబడును. రేట్లు వ్రాసి తెలియజేయబడును.

శ్రేష్ఠమైన వజ్రములు

శరంబంగారు ఆభరణములు

స్వచ్ఛమైన వెండి సామానులు

వసుమర్తి కన్నయ్యశెట్టి & సన్

218 చైనా బజారు రోడ్, మదరాసు.

"A RARE OPPORTUNITY FOR S. S. L. C. (Studied, Passed or Failed) CANDIDATES."

INSTRUMENT MECHANICS TRAINING AT HINDUPUR, (NEAR BANGALORE).

CONDITIONS:

The applicant must be prepared to join one of the technical branches of the Defence Services to which he might be assigned and he should live in the Civmil Hostel attached to the Training Centre.

PHYSICAL REQUIREMENTS:

Age between 18 and 30 years; height 4 feet 11 inches; weight 100 lbs; chest measurement, when expanded, 31 inches.

DURATION OF THE COURSE:

Maximum period of one year.

STIPENDS:

Matriculates and School Final candidates eligible for college course or public service are entitled to a monthly stipend of Rs. 26—10—0 plus free rations and accommodation; others who have studied up to S. S. L. C. are paid Rs. 21—10—0 plus free rations and accommodation. As soon as the Director of the Instrument Mechanics Training Centre certifies that a trainee is likely to become an efficient Instrument Mechanic he is classed as an improver and paid Rs. 32—14—0 besides free rations and accommodation irrespective of educational qualifications.

PROSPECTS:

After passing GRADE III Trade Test, the trainee is entitled to a minimum of Rs. 48 per mensem. Free rations are allowed including atta or rice, dal, potatoes, vegetables, sugar, ghee, meat, milk, salt and spices plus a messing allowance of Rs. 3/- per mensem in cash or kind. Free accommodation, free clothing and free medical attendance are also provided. It is possible for a Grade III Tradesman, who is keen on his work, to reach the second or even the 1st Grade in the first year of his service and thus become entitled to increased pay of Rs. 76—2—0 per month. It is also possible for a recruit to secure promotion to the rank of Naik or Havildar even in the first year of his service and thus earn additional pay of Rs. 6/- or Rs. 9 respectively per month. Service in the Army is for the duration of the War and 12 months thereafter, if required.

Apply for forms to:—

Mr. V. RAMAKRISHNA, CHAIRMAN,
NATIONAL SERVICE LABOUR TRIBUNAL,
CATHEDRAL POST, MADRAS.

జ్ఞాపకార్థం మాత్రమే!

ప్రస్తుతపరిస్థితులవలన మీ అభిమాన ఇంగ్లీషు బిస్కట్లను పంపలేకపోవడమునకు మే మెంతయు విచారించుచున్నాము—కాని కొలదికాలములోనే యీ మా బిస్కట్లయొక్క ఖాతాదారులకు వాటిని సరఫరా చేయగల్గుదుము..... అంతదనుక జ్ఞాపక ముంచుకొనుడు.

పీక్ ఫ్రీన్

గ్లాక్సో బిస్కట్లు

PEEK FREAN

Glaxo

BISCUITS

ఇండియాకు తిరిగి వచ్చును

వారఫలాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులు

మార్చి 8 మొదలు 14 వరకు

గ్రహస్థితి

రవి:-(కుంభం 14 మీనం) చంద్రుడు (మీన, మేష, వృషభ, మిథున తులలు) కుజుడు (మకరం) బుధుడు (కుంభం) శుక్రుడు (మీనం) గురువు (మిథునం) శని (వృషభం) 8 చంద్ర శుక్ర, 12 చంద్ర, శని సమాంశ.

ధరలు

పట్టు ఉన్ని ప్రత్తి (బ్రోచి) నూలు.

పట్టు, ఉన్ని ప్రోత్సాహకరముగా యుండును. ప్రత్తి ఈవారమంతయు తాత్కాలికముగ కొంచెము హెచ్చుచుండిన నూ స్పెక్యులేషన్ కష్టముగ యుండును. 14 తటాలున కొంత తగ్గవచ్చును. నూలు కొద్దివారలతో 9 నుండి యు హెచ్చును.

బంగారు, వెండి

బంగారుకొనుట లాభకరము. వెండి 9 నుండి చలామణి క్రమిణా హెచ్చును. 14 కొంచెము తగ్గును. స్పెక్యులేషన్ కూడదు.

వాటాలు

నలామణి క్లిష్టముగ యుండును.

ధాన్యములు-ఆహారవస్తువులు

ధాన్యములు కొంచెము పెరుగును. వేరుశనగ, ఆవిశెలు- (నూనె వస్తువులు) ఇంకా కొంచెము పెరుగును. కారపు వస్తువులు కొనుట లాభకరము.

ముహూర్తములు

8-వ తేదీ రాత్రి వేకువన 4 గంటలకు రేవతి ధనర్లగ్నమునకు వివాహమునకు రహితము.

లగ్నఫలములు

మేషం:—(అశ్విని, భరణి, కృత్తిక 1.)

ఈ వారంలో మీకు బాగా పరిచయం నమ్మకం యుంటేనేగాని ఎవరినీ నమ్మవద్దు. కుటుంబంలో సుఖం తక్కువగా యుంటుంది. పరిపడని వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవద్దు. ఆధ్యాత్మికంగా మనస్సు నిలచియుంటుంది. ప్రయాణం 10, 11 తప్ప చేయవద్దు. ఇతర తేదీల్లో ఆరోగ్యం ఆర్థిక స్థితి బాగా యుండదు.

వృషభం:—(కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర, 1, 2) ఈవారంలో 10, 11 తేదీల్లో తప్ప అన్నిరంగాల్లో కూడా అనుకూలంగానే యుంటుంది. డబ్బు చేలామణి హెచ్చుతుంది. ఉదారహృదయంతో ఇతరుల కష్టాన్ని గమనిస్తారు. వృత్తివ్యాపారాల్లో లాభం, అనుకూలంగా పరిష్కారాలు నెరవేరుతవి. చరాస్తిపరిష్కారం మాత్రం వద్దు. స్పెక్యులేషన్ కొంత లాభకరం. ప్రయాణం అనుకూలం కాదు.

మిథునం:— (మృగశిర 3, 4 పాదాలు ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ప్రస్తుతం మీకు ఏదో ఒకవిధంగా ఒత్తిడి కలుగుతూనేయుంది. శని, గురు, కుజులు మీకు బొత్తిగా మంచివారుకారు. క్లిష్ట సమస్యలను ఎలా ఎదుర్కొవాలో మీకు బాగా తెలుసు గనుక సద్దుకుపోతున్నారు.

ఈవారంలో ప్రయాణంసాగదు. వారాంతంలో డబ్బుకు ఒత్తిడి కలుగుతుంది. ఆరోగ్యంకూడా బాగా యుండదు.

కర్కాటకం:—(పునర్వసు 4 పాదం పుష్యమి, ఆశ్లేష) ప్రస్తుతం అంగారకుడు సప్తమంలో యుండడంవల్ల భార్యకు ఆరోగ్యం బాగా యుండకపోవడం, మనస్సుకు జంకుపుట్టు కలుగుతూ యుండడం ఏర్పడుతుంది. ఆహారవిహారాల్లో జాగ్రత్త అవసరం. వృత్తి వ్యాపారాలు ఉత్సాహంతో సాగించినా శ్రమకు తగిన లాభంకలుగదు. చరాస్తి పరిష్కారంవద్దు. 10, 11 శుభవార్త.

సింహం:—(మఘ, పుబ్బ, ఉత్తర 1) ఈ వారంలో 10 దాకా స్వల్ప ఆటంకం ఏర్పడినా 11 నుండి నిర్విఘ్నంగా నెరవేరుతవి. స్థిరాస్తి పరిష్కారం, కోర్టు వ్యవహారాలూ అనుకూలం అవుతవి. ప్రయాణం, ప్రయాణోద్యోగం 11, 12 ల్లో లాభకరంగా యుంటుంది. శుభప్రస్తావన చేస్తారు. చదువు బాగా సాగుతుంది.

కన్య:—(ఉత్తర 2, 3, 4; హస్త, చిత్త 1, 2) ఈ వారంలో వృత్తి వ్యాపారాల్లో మీ లక్ష్యం గురితప్పదు. ప్రతికూలుర మీ మీద ఆదరం కలుగుతుంది. ఉద్యోగం సామాన్యంగా నడుస్తుంది. ప్రయాణానికి ఆటంకం కలుగవచ్చు. చరాస్తి పరిష్కారం 8-9ల్లో కొంతలాభకరం. 9 నుండి 13 దాకా కొన్ని ఆటంకాలు, ఆరోగ్యభంగం కలుగుతుంది కాని 14నుండి సర్దుకోకలుగుతాయి.

తుల:-(చిత్త 3, 4; స్వాతి, విశాఖ 1,2,3)

ఈవారం అంతా కొంచెం ఓర్చియుండండి. పైవారంనుండి లగ్నాధిపతిబలం వృత్తి వ్యాపారాల్లో కొంతవరకు అనుకూలిస్తుంది. చదువు, సారస్వత యత్నం నిర్విఘ్నంగా నెరవేరుతవి. కుజుడుస్వోచ్చంలో కొంతవరకు భార్యకు అనారోగ్యము కలిగిస్తాడు.

ఉద్యోగం కొంత శ్రమతో నడుస్తుంది. ప్రయాణం 9, 10 లాభకరం.

వృశ్చికం:-(విశాఖ 4 అనురాధ, జ్యేష్ఠ) ఈవారంలో 8, 14 తేదీల్లో తప్ప మీ కార్యక్రమానికి ఏలాటి ఆటంకం కలుగదు. ఉద్యోగం కొంత శ్రమకలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో కొంతలాభం కలుగుతుంది. ప్రయాణం 13 లో పుగా లాభకరం. సాంఘిక వ్యవహారాలు ఉత్సాహంతో జరుపుతారు. చరాస్తి పరిష్కారం, స్పెక్యులేషన్ అనుకూలించవు.

ధనుస్సు:-(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పాదం) ఈవారంలో 11 దాకా వృత్తి వ్యాపారాలు సలుకువతో జరపడం అవసరం. 8, 9 భోజనశయన సౌఖ్యం యుండదు. వృథా శ్రమకు గురిదకాతారు. 10, 11 మనస్సుకు నొప్పి కలుగడానికి, ఇతరులు తప్పుమార్గాన లాగడానికి అవకాశం ఉంది. 12 నుండి ఉమ్మడి పరిష్కారాలూ ప్రయాణం లాభకరం. స్పెక్యులేషన్‌లో జాగ్రత్త.

మకరం:-(ఉత్తరాషాఢ 2,3, 4; శ్రవణం ధనిష్ఠ 1, 2) లగ్నంలో అంగారకుడు స్వోచ్చసంబంధంవల్ల వృత్తివ్యాపారాల్లో శ్రద్ధ కలిగించినా కుటుంబంలో ఎదో విధంగా మనస్సుకు శ్రమకలిగిస్తూ యుంటాడు. సలుమారు ఆరోగ్యభంగం కలుగుతూ యుంటుంది. ప్రయాణం తలపెట్టకుంటేనే మంచిది. 9 నుండి 12 దాకా నూతన యత్నం, ముఖ్య పరిష్కారాలూ అపుకుంటె మేలు, 13 నుండి అనుకూలం కలుగుతుంది.

కుంభం:-(ధనిష్ఠ 3, 4 శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3) ఈవారంలో రవికుజులు మీకు వ్యయప్రయాసలు కలిగిస్తారు. వృత్తి వ్యాపారాల్లో స్పెక్యులేషన్‌లో కొంత జాగ్రత్తఅవసరం. అయినవారే అకారణంగా అపనింద మోపుతారు. ముఖ్యపరిష్కారాల్లో ఇతరుల సలహా పాటించవద్దు. ప్రయాణం సాగదు. నూతనయత్నం 9, 10, 14 లాభకరం.

మీనం:- (పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర, రేవతి) ఈవారంలో లగ్నాధిపతి ఋజువర్తనంవల్ల మీ స్థితి క్రిందటికన్నా మేలుగా యుండే సూచన లున్నవి. వృత్తి వ్యాపారాల్లో ముందుకు పోవడానికి అవకాశాలు ఏర్పడుతై. వినియోగించుకోడం మీలో యుంటుంది. ప్రయాణం 8 తర్వాత లాభించదు. నూతనయత్నం, ముఖ్యపరిష్కారం 12, 13 లాభకరం. ఉత్తర ప్రత్యుత్తరాలు ఎక్కువగా జరుగుతవి.

ప్రజాపరిపాలనా సూత్రాలకు విరుద్ధము

పంచాయితీ బిల్లుపై ప్రభుత్వ నిర్ణయాలు

(నరసింహదేవర సత్యనారాయణగారు)

ప్రభుత్వమువారు పంచాయితీఆక్టును సవరణచేయుటకు తలపెట్టి కాంగ్రెసు మంత్రివర్గమువారు అధికారములో నున్నప్పుడు మాజీ రెవిన్యూమంత్రివర్యులగు శ్రీ ప్రకాశం పంతులుగారు గ్రామస్వపరిపాలనకు అనువగు చట్టమును తయారుచేయుచున్నట్లు ప్రకటనలు కావించిరి. ఇంతలో మంత్రివర్గము రాజీనామాయిచ్చిరి. ప్రజాప్రతినిధులు శాసనసభలలో యిట్టి చట్టమును కూలంకషముగా విమర్శించి అమలులో పెట్టుట యుచితము: శాసనసభలకు స్వస్తి చెప్పి గవర్నరు నియంతలే యిట్టి ప్రజాపరిపాలనతో సంబంధించిన చట్టమును ప్రజాప్రతినిధుల సమ్మతి లేనిదే చట్టము కావించుట స్వపరిపాలనా ధర్మమునకు వ్యతిరేకము. శాసనసభ్యులు లేరుకదా, గవర్నరు సలహాదారులు నియోగించిన కమిటీ సభ్యుల సలహాలైనను పాటించకుండ తమ యిష్టప్రకారమే పంచాయితీ చట్టమును ప్రభుత్వమువారు కొంతమార్పులతో ప్రవేశపెట్టుట ప్రజాంగీకారము యెంతమాత్రము కాజాలదు.

ముఖ్యలోపాలు

పంచాయితీలను ప్రతిగ్రామమునకు లేక గ్రామసముదాయములకుపైన నిర్బంధముగా వర్తింపచేయుటకు ప్రభుత్వమువారు అంగీకరింపలేదు. ఇందుమూలమున ప్రభుత్వమువారికి ఏమి నష్టమున్నది. ఆదాయము ప్రభుత్వమువారు కలుగజేయుటకు సమ్మతించక పోయినను గ్రామములలోని వనరులు వృద్ధిపరచుట కొని స్వయంపోషకత్వము చేసుకొనుటకైనను గ్రామాదులు నోచిపెట్టుకొనలేదు. గ్రామ పురోభివృద్ధికి పంచాయితులు సహకార సంఘములు అవశ్యకములని ప్రభుత్వమువారు ఎల్లెత్తి చాటుచు, చట్టముచేయునప్పటికి తామే యుపేక్షించి యూరకుండుట సమంజసముగా లేదు.

కలెక్టరులకు అభిప్రాయము

ప్రజాభిప్రాయము, కమిటీసభ్యుల అభిప్రాయము స్థానిక జిల్లాకలక్టర్లకు పంచాయతులపై అధికార ముండగూడదని ఏకాభిప్రాయము వెలిబుచ్చిరి. కాని యింకను కూడ ప్రభుత్వమువారు పెడచెవి పెట్టిరి. జిల్లాకలెక్టర్ల అభిప్రాయములు సాధారణముగా తహసీలుదార్లు, రెవిన్యూయిన స్పెక్టర్ల అభిప్రాయములపై ఆధారపడి యుండును. ఈయుద్ధకాలములో రెవిన్యూ యుద్యోగులు పంచాయితీలద్వారా యుద్ధ చందాలను వసూలు చేయుచున్నారు. కలక్టర్ల ఆజ్ఞలు పంచాయితి శిరసావహింపవలెను. లేనిచో వారి తీవ్ర విమర్శకు పాలుకావలసినదేను. ప్రభుత్వమువారు కలక్టర్ల అధికారము పంచాయితీలపై రాజకీయముగా నిర్బంధించుటకు కాక వేరుకాదు. ఇంగ్లాండు దేశములో కౌంటీకౌంసిల్లపైనను ప్యారిషులపైనను యెట్టి అధికారములేదు? ఆ దేశములో స్వపరిపాలనయందు తరిఫీదు నిచ్చుటకు ప్రజలకు స్వస్వాతంత్ర్యములను స్వేచ్ఛగా నొసగుచున్నారు. తుదకు వోటింగు అధికారము కూడ పరోజనులందరికి లేకుండ జేసిరి. ఇది ప్రజాపరిపాలనా సూత్రమునకు విరుద్ధము.

వోటరులు

శాసనసభల వోటర్లై పంచాయితీలకుకూడ వోటరుగ నిర్ణయించుట మూలమున నూటికి పదిమందికిమాత్రమే వోటింగు అధికారము కలుగజేసిరి. గ్రామపరిపాలనావిధానమునందు తమ అభిప్రాయమునైనను ప్రకటించుటకు నూటికి 90 మందికి లేకుండ జేయుట అనుచితము. గ్రామ విద్యావిధానమునందు గ్రామపంచాయితీలకు సంబంధములేకుండ చేయుట శోచనీయము, చాల సంకుచిత భావమని పంచాయితీలు, జిల్లాబోర్డులు, కమిటీసభ్యులు యేకగ్రీవముగా ఈవిమర్శకుమై ప్రకటించియున్నారు.

ఆదాయము

పంచాయితీల ఆదాయము విషయమై కూడ ప్రభుత్వమువారు సంకుచితభావమే కనుపరచిరి. పంచాయితీలను జిల్లాబోర్డు అధికారమునుంచి తొలగించి ప్రత్యేక రాష్ట్రీయోద్యోగిక్రింద పరిపాలింపబడుటకు ప్రభుత్వమువా రంగీకరించిరి. గ్రామసువసబులకు అధికారిత్వ సభ్యత్వము కలుగజేసి యింకను నియోజకసభ్యుల తత్వము అంగీకరించుట యెంతమాత్రము తగియుండలేదు. నూతనచట్టము విశాలభావము కనుపరుచుటలేదు. ప్రజాపరిపాలనా సూత్రములకు విరుద్ధము. నిరంకుశ పరిపాలనా విధానమునకు రోహదము. ఈ చట్టమును శాసనసభలు తిరిగి ప్రతిష్ఠించువరకు ప్రభుత్వమువారు ప్రకటించకుండగ నిలిపియుంచుట మేలు.

45 వంటచెరుకు కూపులు యేలములు

శ్రీ విజయనగరం యస్టేటు అడవులలోని వంటచెరుకుకూపులు ఈక్రింద నమోదు చేసిన మకాములలో ఆయా తేదీలను ఎస్టేటు కలెక్టరుగారు యేలము వేయుదురు. వాయిదా 1—4—1943 మొదలు 31—8—1944 తేదీవరకు. తక్కినవివరములు ఆయా రేంజిఆఫీసులనుండియు, విజయనగరము ఫారెస్టు సూపరింటెండెంటు ఆఫీసునుండియు తెలిసికొనవచ్చును.

రేంజి.	కూపుల సంఖ్య.	మొత్తమువిస్తీర్ణము.		వేలంవేయు స్థలం.	వేలం తేదీ, సంవత్.
విజయనగరం	1	25	యెకరములు	విజయనగరముకోట.	18—3—43 మధ్యాహ్నం
డిటో	7	500	,,	పెద్దగాడి, జాణా ఆఫీసు, విశాఖపట్నము,	27—3—43 మధ్యాహ్నం
శృంగవరపుకోట	10	500	,,	జొడ్డవార. ఫారెస్టు బంగళా,	22—3—43 మధ్యాహ్నం
గజపతినగరం	10	425	,,	గజపతినగరం. జాణా ఆఫీసు,	23—3—43 మధ్యాహ్నం
అనకాపల్లి	12	475	,,	అనకాపల్లి. జాణా ఆఫీసు.	26—3—43 మధ్యాహ్నం
జలంత్రా	5	350	,,	సోముపేట, జాణా ఆఫీసు.	30—3—43 మధ్యాహ్నం

విజయనగరం, 22—2—43.

కె. ఎన్. అనంతరామన్,
ఎస్టేట్ కలక్టర్.

కిరసనాయిలు పొదుపు



లాంతరు

ఇండియాలో హరికెన్ లాంతర్లు 5 కోట్లకు మించిపున్నవని అంచనా చేయబడినది. ఈ లాంతర్లు ఉపయోగించే వారందరూ—యీ క్రిందపుదహరించిన అతి సూక్ష్మనియమాలను అనుసరిస్తే—చిలుపయైన కిరసనాయిలును యెంతో పొదుపు చేయవచ్చును.

(ఎ) గాజు చిమ్నీని ప్రతిరోజూ పరిశుభ్రముగా తుడుస్తూవుండండి. మసిబట్టిన చిమ్నీ, అంటే సాధారణంగా కావలసిన దానికన్నా పెద్దకొడి కావలసి వస్తుంది.

(బి) సరిసమానంగా చెలిగేటందుకుగాను వత్తిని తరచుగా తిరిస్తూవుండండి.

(సి) వత్తిని కాలదానికి యెంత తక్కువగా అట్టిపెట్టడానికి చీలో అంత తక్కువగానే వుంచండి. సామాన్యమైన అవసరాలకు అంగుళంలో ఎనిమిదవ వంతు వత్తి చాలును.

(డి) లాంతరులో కిరసనాయిలువుండే డబ్బీ బాగానికి ఎప్పుడూ మూత గట్టిగావుండేలా చూడండి. లేకుంటే కిరసనాయిలు యెక్కువగా ఆవిరి అవుతుంది.

చమురు పోసేటప్పుడు బయట పడకుండా చూడండి వీటన్నింటినీ మించి

నిజంగా మీకు దీపం అవసరమైతేనే తప్ప లాంతరు వెలిగించకండి.

బర్మా - షెల్

B86K 48 TC

పబ్బులు ధరలు

ఈ దిగువ నుదహరించిన ప్రఖ్యాతిగాంచిన వస్తువులకు ప్రస్తుతపు కాలమాన పరిస్థితులను బట్టి యీ క్రింద వివరించిన ధరలు రైలు వసతులు గలిగినటు వంటివన్నీ, వర్తకపు పన్నులు విధింపబడినటు వంటివన్నీ ప్రదేశములలో సరసమైనవి

సన్‌లైటు	* పెద్దది	.. ..	అ. 3
	చిన్నది	.. ..	అ. 2
లైఫ్‌బాయి	* పెద్దది	... ..	అ. 3½
	చిన్నది	.. ..	అ. 2
లక్సు టాయిలెట్	పెద్దబిళ్ల	.. ..	అ. 4½
	చిన్నబిళ్ల	.. ..	అ. 1½
లైఫ్‌బాయి టాయిలెట్	పెద్దబిళ్ల	.. ..	అ. 4½
లక్సు ఫ్లేక్సు	పెద్ద ప్యాకెట్	..	అ. 14
	మధ్యనైజు ప్యాకెట్	..	అ. 7
	చిన్నసైజు ప్యాకెట్	..	అ. 3½
నిమ్	పెద్దసైజు	..	అ. 12
	మధ్యసైజు	..	అ. 7
గాసేజస్ ఎంప్రెస్ పేర్	కోపు ఒకటికి	..	అ. 7
గాసేజస్ హవుసు వైఫ్ స్ప్రేండు	కోపు ఒకటికి	..	రు. 1-1
గాసేజస్ పీల్ బార్	కోపు ఒకటికి	..	అ. 12

* పెద్దసైజు సన్‌లైట్ సబ్బు, లైఫ్‌బాయ్ సబ్బు యిప్పుడు మైనపు కాగితంలో చుట్టబడి విడి విడిగా పైన వివరించిన ధరలకు అమ్మబడు చున్నవి. రెండు సబ్బులుగల పెట్టెలుకూడా దొరుకుటకు ప్రస్తుతం వీలు కావచ్చును. ధరలు సన్‌లైట్, అణాలు 6, లైఫ్‌బాయ్, అణాలు 7

ప్రజలయొక్క సౌకర్యార్థమై

లివర్ బ్రదర్సు (ఇండియా) లిమిటెడ్

వారిచే ప్రకటించ బడినది

[N.B.— ఈ ప్రకటన 8 – 2 – 1943 నుండి అమలులోకి వచ్చును]

L. Com 24-178 TL. BOM

బహిష్టు తరిగి ప్రారంభమగుచుండు. తెల్లలు (లిఉర్రస్) ఒక్కటోలుగా బహుకాలము వచ్చుచున్నవి. ఎంతకాలంనకం కలిగిన కాన్పులేదు. సర్వరోగములకు పర్యవసానమైన మందు. రూ. 2-8-0 రూపాయలు ఎంతమాత్రం పంపుదురు.
Dr. B K BHADURY, Sirajganj (Bengal) B. A. R.

సంతానని రోధం
అస్పర్మేన్ (లిఉర్రస్) సంతానహీనతకు నివారణమైన కొత్త మందు. కోర్సుగా పోగులు రూ. 4/8/-; తాత్కాలికంగా పోగులు రూ. 2/8/-; డబుల్ (లిఉర్రస్) బలమైనవాని ముఖంతను, స్త్రీముఖంతను కలుగజేస్తుంది. రూ. 3/8/- ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయగలవలెను.
W. DYE & CO.
P. O Ramna, Dacca (Bengal) A P.

మెన్సో నపర్మెంటు లిఉర్రస్. బలమైనవాడు & జాతరంతల్లు నిలిచిపోయినా. 6 నెలలలో పనిచేస్తుంది. ఖరీదు రూ2/- పి.పి. 9 అ. ఇంగ్లీషులో వ్రాయుము. వివరములకు పి.పి.పి. అంగీకరింపబడును. Dr. U.N. CHAKRAVORTY, (A. P. I) Serajgunja, Bonbaria, PABNA Cal. Branch: 126B, Hazra Rd., Kalighat. Stockists: Rimek & Co., and M. BHATTACHARJEE & Co., CALCUTTA

జమున
మూలికామలం
పుండ్లు, గోళ్లు, కాయలు, గజ్జి, కర్పాన్, నల్లి, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, గడ్డలు, యితి అని అనే సమస్తచర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది లేదియులేదు. హిమాలయాలు దంతెట ఖ్యాతి గాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును. పెద్ద డబ్బి 12 అ॥ చిన్న డబ్బి 2½ అ॥
పిశే కెమికల్ వర్క్స్, గుంతకల్.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"వివలైన్ హైరాయిలు" (లిఉర్రస్)
వెంట్రుకలు యెంత నెరసినా సరే, ఆమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లనే వాడబడి సిఫార్సు చేయబడినది. రంగుపోయడం మానివేయండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3/-లు, చిన్న సీసా రు 1/15/- మూడు సీసాలు కొంటే పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—S. P. CO., P. O. Box 10006, Calcutta.

నూరు సంవత్సరముల ప్రసిద్ధి
నరముల బలహీనత
ధాతునష్టం
మలబద్ధం
నీరసము కు
ఈశ్వర్స్
రత్నపురుష లేహ్యం
నే సేవింపుడు.
అందరి కెమిస్టులవద్దను దొరకును.
ఈశ్వర ఫార్మసీ, పో. బా. 127 మదరాసు.

శ్రీ॥ శ్రీ॥ కాశీనాథుని
నాగేశ్వరరావుగారు
టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
(తృతీయ ముద్రణము)
కద్దరుబైండు వెల రూ. 2-0-0
ప్యాకింగు పోస్టేజిఖర్చు రు 2-5-0 పంపిన కాపీని అన్ రిజిస్టర్డ్ ద్వారా పంపబడును వి. పి. ద్వారా పంపబడదు.
వలయువారు:
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

చిల్లరదాచినందులకు శిక్ష

వెనుకొండ కేసులో తీర్పు

వెనుకొండ, మార్చి 8:— ఈ తాలూకా వెనుకొండపల్లి గ్రామం వాస్తవ్యుడైన సంగప్ప అనునతడు తనకు కావలసినదానికంటె ఎక్కువగా చిల్లర యుంచుకొన్నాడనియు, మరియుఅతనిదగ్గర 6R5 కానులు, 8 రూపాయల నాణెములు, రెండు అణాలు నాణెములు 2 ను, అణాల నాణెములు 4 కలిగి యుండెననియు, రూపాయి 1కి 0-1-0 వంతున కమిషన్ పుచ్చుకొని చిల్లర యిచ్చుచుండెననియు, యీయూరిపోలీసువారు సంగప్పపై ఇం.ద. నేరమరించి కేసు పెట్టిరి.

పై కేసును నిన్న సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ వి. ఆర్. కృష్ణస్వామి అయ్యర్ యం. ఎ. గారు విచారణకు లిపి పై ముద్దాయి పై నట్లము ననుసరించి నేరస్థుడని నిర్ణయించి 8 నెలలు కఠినశిక్షయు 50 రూ॥ ల జరిమానాయును విధించుచు, తీర్పు చెప్పిరి. జరిమానా మొత్తమును చెల్లించని యెడల మరి 2 మాసములు శిక్ష.

ముద్దాయి పరముగా వాదనలేదు పై ముద్దాయిని పోలీసువారికి పట్టించినందులకు యీయూరి వాస్తవ్యుడగు యస్. యస్. రాము అనునతనికి ప్రభుత్వమువారు 5 రూపాయలు బహుమతిగా నొసంగియున్నారు. (స్వ. వి.)

హైదరాబాదు వార్తలు

గ్రంథకర్తకుశిక్ష

హైదరాబాదు, మార్చి 8:— 1942లో అణాగ్రంథమాలలో ప్రచురించిన 'సుభాషచంద్రబోసు'ను గ్రంథ రచయితయగు శ్రీరంగదాసుగారికి స్పెషల్ మేజస్ట్రేటుగారగు గులాబ్ సింగ్ గారు ఆ గ్రంథమును రచించినందులకు హైదరాబాదు కోడ్ సెక్షన్ రూల్సు క్రింద 18 నెలల జైలు విధించిరి.

ఉల్టీగంగా ఫిలిం నిషేధం

ఉల్టీగంగా అను ఫిలిం హైదరాబాదు నగరం లోనికి రాకుండ నిషేధింపబడినది.

వేమనగ్రంథాలయ వార్షికోత్సవము

శ్రీ పింగళి వెంకటరామారెడ్డిగారి (దేశముఖ్) అధ్యక్షతక్రింద వేమన గ్రంథాలయ వార్షికోత్సవము నాంపల్లిలో జరిగినది. శ్రీ రాజాబహదూరు వెంకటరామారెడ్డిగారు హైకోర్టు వకీళ్లును, వేమన గ్రంథాలయ స్థాపకులలో ఒకరును, నిజాం ఆంధ్రమహాసభ పూర్వాధ్యక్షులునగు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారి చిత్రపటమును బహిరంగపరిచిరి. కవికోకిల రువ్వూరి రామిరెడ్డిగారి "పెద్దన కావ్యకళాప్రతిభ"యను విషయమునాధార ఉపన్యసించిరి. (స్వ. వి.)

వెంకటగిరిలో నాటక ప్రదర్శనం

మార్చి 2:—తేదీ రాత్రి శ్రీ శ్రీ వెంకటగిరి కుమారరాజావారి పుత్రికా వివాహ మహోత్సవ సందర్భమున, బళ్లారి ఆర్ లవర్స్ లీగువారు, శ్రీ రాజావారి నాటకశాలలో "చంద్రగుప్త" అను తెనుగు చారిత్రక నాటకమును ప్రదర్శించిరి. శ్రీ యస్ యన్. రామస్వామి బి. ఏ, బి, యల్; కడప అడ్వొకేట్ గారు చంద్రగుప్త పాత్రమును, శ్రీ బళ్లారి రాఘవగారు చాణక్య పాత్రమును, శ్రీమతి పద్మావతీదేవిగారు ఛాయాపాత్రమును నటించిరి. (ఒ. వి.)

కర్నూలు

ఉపాధ్యాయ పండిత పరిషదుపసంఘం

కర్నూలు, ఫిబ్రవరి 27:— నిన్న మునిసిపల్ హైస్కూలులో పై సంఘము సమావేశమై 1943వసం॥నకు కార్యనిర్వాహకవర్గము నెన్నుకొనిరి. అధ్యక్షులు శ్రీ అనుముల సుబ్రహ్మణ్యశాస్త్రిగారును, ఉపాధ్యక్షులు శ్రీమాన్ వై. రాఘవాచార్యులుగారును (కర్నూలు), కార్యదర్శి కోశాధికారులు శ్రీ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారును (నంద్యాల), సహాయ కార్యదర్శి శ్రీ ఎం. విశ్వనాథముగారును (కర్నూలు).

ఈ సమావేశములో కృష్ణా గుంటూరు మండలములలో స్వేచ్ఛలాఫీసరులు హిందీ సంస్కృతాంధ్ర పండితులను కొందఱను పిలిపించి వారికి గమ్యములు గలిగించిన చర్యకు విచారముగ చెల్పుచు, ఈవిషయమై పరిషదధ్యక్షులు తగిన శ్రద్ధతీసికొని ఈ నిర్ణయ మాచరణలోనికి రాకుండ ప్రయత్నింపవలయు నని తీర్మానింపబడెను. (ఒ. వి.)

బాండూపూరునుండి ఆహారసరకుల ఎగుమతి నిషేధం

హిందూపూరు, మార్చి 5:— పోయినవారము స్థానికాధికారులు చెల్లెమును జిల్లాపలుపలకు ఇచటినుండి ఎగుమతి నిషేధించియుండిరి. ప్రస్తుతము చింతపండు మిరపకాయలు వీటినిసహా జిల్లాపలుపలకు ఎగుమతిచేయరాదని ప్రకటించారు. దీనిమూలముగా వీటిధరలు చాలావరకు తగ్గిపోయినవి. (స్వ. వి.)

మద్రాసు హైకోర్టు

అనకాపల్లి హత్యకేసు పునర్విచారణకు ఉత్తర్వు

(న్యా॥ కింగ్, న్యా॥ సదాశివుడ్డీన్)

చెన్నపురి, మార్చి 8:— బుడ్డి సన్యాసిపై హత్యాసేరకు వచ్చిన రిఫర్డు ట్రయలులో సదరు కేసును తూ॥ గో॥ జిల్లా సెషన్సు జడ్జికి మాగస్తూ పునర్విచారణకు న్యాయమూర్తులు ఉత్తర్వు నిచ్చిరి.

కేసు వివరాలు

కూరలమ్మకొని బ్రతికే బుడ్డి అప్పన్న భార్య అన్నపూర్ణమ్మ 10-10-42 తేదీన రెండుగంటలవేళ భర్తకు అన్నంపెట్టి తాను తిని, పిల్లలను ఇంటివదలి పేర్లు ఏరటానికి పోయెను. ఆరాత్రి ఇంటికి తిరిగి రాకపోవుటచే భర్త కొంతసేపటికి, కానక, మరునాడు మళ్లీ వెదకబోగా ఒకనూతిలో చెవులని, ముక్కుని, కత్తిరింపబడి, తేలుతూన్న చూలాలైన భార్యను కాంచి పోలీసులకు దెలిపెను పోలీసులు బుడ్డి సన్యాసి, వేగి అప్పలనాయుడు అనువారలు ఆమె హత్యకు కారకులని ఆరోపణ తేగా విశాఖపట్నం జిల్లా సెషన్సు జడ్జి మొదటి ముద్దాయి సన్యాసి దోషి అంటూ ఉరిశిక్ష విధిస్తూ, రెండో ముద్దాయి నిర్దోషి అని వదలివేశారు.

తీర్పు

న్యాయమూర్తులు సదరు కేసును పునర్విచారణకు ఉత్తర్వునిస్తూ 342 సెక్షన్ క్రింద ప్రశ్నోత్తరాలను చెట్టిన సాక్ష్యాన్ని ముద్దాయి తేలుసుకొని చెప్పుకోవలసిందంతా చెప్పుకోకుండా శిక్షించరాదని ఈ కేసు మరొకజడ్జి అనగా తూ॥ గో॥ జిల్లాజడ్జి విచారించవలెనన్నారు.

శ్రీ ఎస్. కోటీశ్వర రావుగారు ముద్దాయితరపు వాదించారు.

కడప లోహసంపద

మద్రాసు, మార్చి 4:— మద్రాసు ప్రభుత్వంవారి క్రింది ప్రకటన చేయుచున్నారు:—

కడపజిల్లాలో పాపాగ్నినదీ తూర్పు భాగాన వెంపల్లి సున్న పుప్రాంతాల సేల పరిశోధన జరిగెను. అచ్చట లోహసంపదగూర్చి తణికీచేసిరి. ఎస్బెస్టాసు, బెరిటెను, ఘనమగు రాళ్లు, ఇనుము మున్నగునవి అగుపడినవి. కాని అట్టి లాభసాటి వ్యాపారానికి తగినంత లేదు. బాబలిదర్గ ముడిఇనుము బాగున్నది. కాని ఎక్కువ ఉత్పత్తి కాసేరదు. ఉన్న కొద్దిపాటిది మెత్తగనున్నది. అవిశనూనెతో కలిపి వాడిన చో రంగులు వేయుటకు (పయింటుగ) పనికివచ్చును.

వౌంట్ స్టేటలో శిస్తురద్దు

బళ్లారి జిల్లాలో తుంగభద్ర నదీతీరాన, దాంకాల్వలక్రింద పొలములలోను, చెరకు పంట ముగిసినానక, యింకను నీరుగల చెరువుల ఆయకట్టునందును చోళం, కొర్రలు పండించదలచిన రయితులకు హోస్పేట తాలూకాలో బసవన్న కాల్వ, రోయాకాలవ, కమలాపురం చెరువుల క్రింది సాగు చేయబడు భూములకు శిస్తులు యీ ఫస్లీలా వసూలుచేయ నవసరంలేదని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

ఇండ్లవెలుపల పెరళ్ళలో కాయగూరలు పండించుకొనుటకు నీటితీరువా వసూలు చేయరాదను ఉత్తరువు 1352 ఫసలీ ప్రారంభంనుండి అంటే 1-7-42నుండి 1353 ఫసలీ ఆఖరువరకు వర్తించునని ప్రభుత్వంవారు ప్రకటించిరి. అనివరకే కట్టిన శిస్తు వాపసు చేయబడదు.

సంపాదక లేఖలు:

నూలు సలహాసంఘం ఎందుకు పనిచేయడం లేదు

మద్రాసు, మార్చి 2:— చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ జనరల్ శెక్రటరి శ్రీ ప్రగడ కోటయ్యగారిట్లు వ్రాయుచున్నారు.

నూలుధరలు ఎగుడుదిగుడులు లేకుండా మాయటకున్నూ, నూలు సరఫరా సుళువుగా చేయుటకున్నూ మద్రాసు ప్రభుత్వమువారు గత సెప్టెంబరు మాసములో నూలు సలహా సంఘమొకదానిని నియమించిరి. నూలు సలహాసంఘ మేర్పడినదా, రాష్ట్రములోని చేనేత పారిశ్రామికులకెంతో సహాయము చేయగలదని అందరును ఆశించిరి. సలహాసంఘ మేర్పడినది ఒకసంవత్సరము కాలమువరకే. అయినను, సలహాసంఘ సమావేశ మొకటియైనను జరుగలేదు సలహాసంఘము వలన ప్రయోజనము లేదని ప్రభుత్వమువారు తలంచుచుండిరా? అట్లయినచో, సంఘమును రద్దు చేసినట్లు ప్రకటించవచ్చునుగదా! ప్రభుత్వమువారు నిజముగా చేనేత పారిశ్రామికులకు సహాయముచేయ నుద్దేశించియున్నయెడల, యిప్పుడైనను, సలహాసంఘం పనిచేయునటుల చూడవచ్చును. నూలు ధరలు కంట్రోలు చేయవచ్చును కూడా! కావున ప్రభుత్వమువారీ విషయములో తమ నిర్ణయమును జాలుగా ప్రకటించుట ధర్మం.

గ్రంథపరిచయం

ఇంట్రొడక్షన్ టు ఇండియా

రచించినవారు: యఫ్. ఆర్. మోరిస్, రాబర్టు స్టిమ్సన్. వెలరూపాయిన్నర. ప్రకాశకులు: ఆక్స్ఫర్డు యూనివర్సిటీ ప్రెస్, మద్రాసు.

ప్రస్తుతము భారతదేశములో ఉన్న అమెరికన్, బ్రిటిష్ సైనికులకు భారతదేశ పరిస్థితులను తెలియజెప్పవలసినదుద్దేశ్యంతో ఒక భారతీయుడూ, మరొక ఆంగ్లేయుడూ కలసి ఈ పుస్తకాన్ని వ్రాసినారు. పది అధ్యాయాలు, 170 పేజీలు. ఇంతలో భారతదేశాన్ని గురించి సాకల్యంగా చెప్పటం ఎవ్వరికీ సాధ్యంగాదు.

భారతదేశ ప్రాచీన నాగరికతను, రాజకీయ పరిణామమును, ప్రజలవేష భాషలను, ఆచార వ్యవహారాలను, రాజకీయములను సంక్షిప్తముగానే కానివ్వండి, తెలియచెప్పటం కష్టమైన పనే.

ఏ దేశపు చరిత్రకు సంబంధించిన పుస్తకమైనా, వ్రాసేవారి దృక్పథంమీద హెచ్చుగా ఆధారపడి ఉంటుంది. భారతదేశాన్ని గురించి ఇంతకుముందు ఎన్నో గ్రంథాలు వెలువడినవి. ఎందరో భారతదేశ చరిత్రను వ్రాసినారు. కాని ఏ రెండు పుస్తకాలూ ఒకే మాదిరిగా ఉండవు.

రచయితల దృక్పథం

ఈ పుస్తకం ఎలా ఉంటుందీ తెలుసుకోవాలంటే ముందు ఈ రచయితలు ఏ దృక్పథంతో భారతీయ సమస్యలను, చరిత్రను పరిశీలించిందీ తెలుసుకోవాలి.

"ప్రాచీన నాగరికత" అన్న అధ్యాయంలో 'సహగమనం'మీద వ్రాస్తూ, ఆ ఆచారాన్ని నిర్మూలించిన ప్రముఖులలో రాజారామమోహనరాయలు ఒకరు. ప్రతివారికీ 'సహగమనం' అనగానే రామమోహనరాయలు కృషి జ్ఞప్తికి వస్తుంది. కాని ఈ రచయితలు, ఆయన్ను గురించి ఏమీ చెప్పలేదు. అప్పటి బ్రిటిషు అధికారి అయిన బెంటిక్ ప్రభువు ప్రస్తావన ఉంది గాని రామమోహనరాయలు మాటే ఎత్తుకోకపోవటంవల్ల వీరు ఏదృక్పథంతో ఈ పుస్తకాన్ని వ్రాసిరదీ ఇట్టే తెలిసిపోతుంది.

మరొకటి రెండు ఉదాహరణలు:

కాంగ్రెస్ ముస్లింలీగ్ తగాయిదాలు అంటూ చాలా చెప్పినారు. మహమ్మదీయులందరూ దేశవిభజనకోరుతూ ఉన్నారనీ, ముస్లింలీగ్ అందరి మహమ్మదీయుల ప్రతినిధి సంస్థఅని వ్రాసినారు. ముస్లింలీగ్‌లో చేరనుని మహమ్మదీయుల గురించి వీరు ఏమీ చెప్పలేదు.

అవస్థంభన

నేడు దేశంలో ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభనమును చర్చించుతూ, దీనికి కారణము భారతీయులందరికీ అంగీకారమైనట్టి పరిష్కార విధానం లేకపోవటం ఒక్కటే అన్నట్లు వీరు చెప్పివారు. అంతేగాని, బ్రిటిషు అధికారుల వైఖరి కారణమని వీరు అంగీకరించనే లేదు.

మరొకచోట భారతదేశానికి సంపూర్ణ స్వపరిపాలన సంప్రాప్తం కాకపోవటానికి భారతదేశములోని విభేదాలే కారణం అన్నారు. కాంగ్రెస్ హిందూసంస్థ అనే పేరు తమ అభిప్రాయాన్ని ప్రకటించినారు. 1935 ఇండియా చట్టం భారతీయులకు చాలవరకు రాష్ట్రీయ స్వపరిపాలన ఇచ్చిందనీ వీరు తెల్పినారు.

ఇవన్నీ రచయితలు భారతీయ సమస్యలను ఏదృక్పథంతో పరిశీలించి, తమ అభిప్రాయాలను ప్రకటించిందీ తెలిసిపోతుంది. అలాంటివారు తయారుచేసిన పుస్తకం కొత్తగా భారతదేశాన్ని గురించి తెలుసుకుందాం అనుకునేవారికి ఏమీ ఉపయోగపడదు.

ఇతరంగా స్థాలిత్యాలు చాలా ఉన్నాయి. సర్ అక్బర్ హైదరీ భార్య అతనికి ముందే మరణించియుండగా, ఆమె ఇప్పటికీ బ్రతికుతున్నదిగా ఉందని వ్రాసినారు. భారతదేశంలో అంతర్జాతీయ వివాహాలు విరివిగా జరుగుతూ ఉన్నాయనీ, అందువల్ల మత, కుల, సాంఘిక సమస్యలు పరిష్కారమైపోతున్నాయనీ వ్రాసినారు.

డెబ్బయిపేజీల్లో వ్యక్తులను, సంస్థలను, ఉద్యమాలను, జాతులను, జంతువులను, ఆటలను మొదలైనవాటన్నింటినిగురించి క్లుప్తంగా వ్రాసినారు.

ప్రయత్నం బాగానే ఉంది. కాని ఫలితం ఏమీ సంతృప్తికరంగాలేదు. ప్రకాశకుల ఉద్దేశ్యమూ నెరవేరలేదనే చెప్పాలి.

కడప

మార్చి 4:— కడపజిల్లా పోస్ట్ మెకానియర్ గ్రేడ్ స్టాఫ్ యూనియన్ తే 28-2-43 ది శ్రీ ముద్దుకృష్ణ సినిమాహాలులో శ్రీ యస్. కృష్ణస్వామి బార్-అట్-లా గారి అధ్యక్షతను సమావేశమయ్యెను. నూతన సంవత్సరమునకు కె. రంతుమియ్యా, వి. మునుస్వామి నాయుడు, సయ్యద్ హుసేన్ గార్లు కార్యదర్శులుగనూ, మరి 12 మంది కమిటీసభ్యులుగనూ యెన్నుకోబడిరి. (ఒ.వి.)

భీమవరం

మార్చి 3:—స్థానిక పురమందిరం (హాస్టింజ్ హాల్) నడుస్తూవుండగా ఆఫీసరులకొరకు ప్రత్యేకముగా ఒక క్లబ్ కావలెననే ఉద్దేశ్యముతో శనివారంసాయంకాలం స్థానిక అధికారులందరూ కలుసుకొని ఆఫీసర్లు క్లబ్ అనేపేరుతో ఒకటి నడుపుటకు తీర్మానించినారు. (స్వ. వి)

హోమ్ గార్డు

మార్చి 3:—నిన్నటిరాత్రి కాకినాడ పెన్షనర్ల సంఘ ఆవరణములో హోమ్ గార్డు కాకినాడ క్లబ్ సభ్యులు క్లబ్ మెంబరు శ్రీయుత డా॥ ప్రాన్సిస్ గారు (క్లోరిసర్పు ఆఫీసరు, హోమ్ గార్డు) ఈ పట్టణమునుండి బదలీ కాబడిన సందర్భమున అల్పాహార విందు నొసగిరి. (ఒ. వి.)

సమర్థతతో ఎక్కువకాలము పనిచేయుటకు
Exide
Local Agents:—
THE GENERAL ELECTRIC Co. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad.
(656)
స్టార్టు చేయుటకు & లైటుకు

ఇండియా సేవార్థము



మా శిల్పాధికారులు:
ముఖ్యమైన మూలవస్తువులను, యంత్రములు, యంత్రభాగములు మొదలైనవి ఈ యుద్ధముచే అన్యదేశములనుండి తెచ్చుట లేకబడినప్పటికిన్ని, మా శిల్పాధికారులు ఎదురాలోచనగలవారై ముందుగనే జాగ్రత్తబడికి, మా పరకులు తయారుకు గావలసినవాటిని మనదేశములోనే దొరకు వస్తువుల ప్రయోజనమును గనిపెట్టి, వాటినే యుపయోగించి, మా యంత్రశాలలోనే తినుమైన యంత్రములు, యంత్రభాగములన్నిటిని తయారుచేసియున్నారు. తాత్కాలికముగ మనదేశమున గలిగియుండు పరకులకొఱత లోపమును పూర్తిజేయుటకై మా పరకులను గుణలోపము గలుగకుండ యధికముగా తయారుచేసి, దేశమంతటను నమ్మకముగను, ఎడతెగకుండగను వ్యాపింపజేయుటయే మా ముఖ్యోద్దేశముగ గొనియున్నాము.

మీ సహాయము లేనిదో మా ఉద్దేశ్యమును నెరవేర్చుకొనలేము. మీకు అవసరమైన సబ్బులకన్న యెక్కువ సబ్బులను కొని నిలువచేసుకొను అవసరము లేదు. యేలనన మా సేల్సుమన్లు దేశమంతటా గల పెద్ద, చిన్నవర్తకులందరికి వాటిని పంచుదురు.

ప్రజల స్వప్రయోజనార్థము:
ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ,
వారిచే ప్రచురింపబడినది.



కారవడిన ముక్క

భారత దేశముయొక్క నిజమైన ఆహారపు స్థితియేమిటి? అది 100-కి 5-వ వంతు మాత్రమే కొరవడియున్నది. ప్రతి చపాతీ రొట్టెలోను యిరువదియవ భాగమే తక్కువపడినది. కాని గడచిన పదునాల్గు సంవత్సరములలోనను యేడు మాడులు పరిస్థితులు యింతకన్న అధ్వాన్నముగ ఉండుచు వచ్చినవి.

అటువంటి సమయమున యెందులకీ చెరపు? ప్రభుత్వ ధాన్యపు సరఫరామరికాణులుపట్ట యీ నాలుగు గంటలు వేచియుండుటలేల? ఆశ్చర్యము గొలిపే యీ విపరీతపు వెలలేల?

గృహస్థులు వారికి కావలసిన దానికన్న యెక్కువగ కొనగెట్టుచున్నారు.

ధర్మాధర్మ చింతలేనివారు అధిక లాభముల కోసమని అక్రమ పద్ధతులలో వ్యాపారము చేయుచున్నారు.

ప్రభుత్వమేమి చేయుచున్నది? వీరంగులు టాంకులు చేరలసియున్నను వాటిస్థానే.—అంచులవరకును ధాన్యముతో నింపిన ఓడలను దప్పించుచున్నారు. అధికముగ గల ప్రాంతములలో కాని, కొరవడియున్న ప్రాంతములలో పంచుచున్నారు. అక్రమ పద్ధతులలో వ్యాపారము చేయువారిని, అధికముగా నిల్వచేయువారిని నిర్దాక్షిణ్యముగా శిక్షించుచున్నారు. ప్రభుత్వము యింతకుమించి చేయలేదు.

కాని మీరు మాత్రము చేయగలరు! మీకు కావలసినంత ఆహారమును మాత్రమే ఉపయోగించవచ్చును. అదనముగా మీరు నిల్వచేయు ప్రతి మణుగును మీరు చెల్లించు ధరను హెచ్చించును. బజారులో యెంత యెక్కువ ధాన్యముండిన ధర అంత తక్కువకు దిగును. అవసరము, సరఫరా, దీని తత్వమే యిది.

కనుక మీరు దేశమునకు చేయగల అమూల్యతర సహాయమే మీరు మీకు చేసికొనగల సేవాకార్యము.

అన్యాయముగా దాచిపెట్టువానిపై ఆంక్షపేయుడు

దేశీయ యుద్ధ రంగ ప్రచురణ
C.P.U. 174 TG.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras